మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 250 | కర్నూలు | శుక్రవారం అక్టోబర్ 10 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

కేబినెట్ భేటీకి సన్నద్ధం..

కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్

అమరావతి, అక్టోబర్ 9(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభంకానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్న ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ. 87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రేపటి కేబినెట్ సమావేశంలో రూ. 1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది.అలాగే అమరావతిలో రూ. 212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టిఫైడ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ నమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాడివేడి చర్చ..

హైదరాబాద్:(శ్రీచక్ర) తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండో రోజు విచారణ ప్రారంభమైంది. ఇరువర్గాలు ధర్మాసనం ఎదుట వాడివేడి వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు మెదలుపెట్టారు. సమగ్ర సర్వే చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని కోర్టుకు ఆయన తెలిపారు. డోర్ టు డోర్ సర్వేకు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం ప్రకారమే సర్వే జరిపామని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 57.6 శాతం బీసీ జనాభా ఉందని తేలిందని హైకోర్టుకు ఏజీ సుదర్శన్‌రెడ్డి వివరించారు. సర్వే డేటా ఆధారంగానే రిజర్వేషన్లు ఖరారు చేశారని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయించిందని చెప్పారు. బీసీ బిల్లుపై ఒక్క పార్టీ కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేశారు. బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపలేదు కాబట్టి.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిల్లు ఆమోదం పొందినట్టే అని వివరించారు. ఒకవేళ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపి ఉంటే.. అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసి ఉండేదని అన్నారు. మార్చి నుంచి గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు.గవర్నర్ గడువులోపు ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. ప్రత్యేకంగా నోటిపై చేయాల్సిన అవసరం లేదని ఆయన గుర్తు చేశారు. వాదనల నేపథ్యంలో బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించిందా? అని హైకోర్టు ప్రశ్నించింది. దానికి సుదర్శన్ రెడ్డి సమాధానం చెబుతూ.. ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆమోదించిందని స్పష్ట చేశారు.అలాగే.. ఇందిరా సహాని కేసుపై ఏజీ సుదర్శన్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వేరు.. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు వేరని తేల్చి చెప్పారు. ఇందిరా సహాని కేసు విద్య, ఉద్యోగాలకు సంబంధించినదని పేర్కొన్నారు. సహాని కేసు స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించదని ఉద్ఘాటించారు. రాజకీయ రిజర్వేషన్ల కోసం మాత్రమే జోవో తెచ్చామని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని తెలిపారు. ఈ సమయంలో కోర్టుల జోక్యం సరికాదని సూచించారు. శాస్త్రీయ సమాచారంతో రిజర్వేషన్లు తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. ఏ రాష్ట్రం దగ్గర శాస్త్రీయ సమాచారం లేదని ఏజీ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు ముగించారు.

ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్
సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం
వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం
సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు
అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా
ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ

కాకినాడ,అక్టోబర్9(శ్రీచక్ర) ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

12 వరకు ఆ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి..



చెన్నై:(శ్రీచక్ర) రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 12 వరకు భారీ వర్షం కురుస్తుందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ విషయంపై గురువారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. నైరుతి బంగాళాఖాతంలో బాహ్య ఉపరితల ద్రోణి ఏర్పడి ఉందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలతో పాటు పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.ముఖ్యంగా నీలగిరి కోయంబత్తూరు, తేని, దిండిగల్, ఈరోడ్, కృష్ణగిరి, ధర్మపురి, సేలం నామక్కల్, తిరుపత్తూరు, రాణిపేట, వేలూరు, కాంచీపురం జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనింది. శుక్రవారం కోయంబత్తూరు జిల్లాలోని కొండ ప్రాంతాల్లో, నీలగిరి, తేని, దిండిగల్, మైలాడుదురై, నాగపట్టినం, తిరువారూర్, తంజావూరు,పుదుక్కోట, కడలూరు జిల్లాలతో పాటు కారైక్కాల్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. 12 న కోయంబత్తూరు, నీలగిరి, తేని, దిండిగల్, విరుదునగర్, మదురై, శివగంగై జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపింది.

గాజా శాంతి ఒప్పందం..

అమెరికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ..

ఇజ్రాయెల్, (శ్రీచక్ర) హమాస్ మధ్య రాజీ కుదర్చి గాజా శాంతి ఒప్పందానికి నడుం బిగించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. గాజా శాంతి ప్రణాళిక మొదటి దశను స్వాగతించారు. గాజా ప్రాంతంలో శాశ్వత శాంతి వైపు ఇది తొలి అడుగు అని మోదీ అభివర్ణించారు.ఇజ్రాయెల్, హమాస్ మధ్య రాజీ కుదర్చి గాజా శాంతి ఒప్పందానికి నడుం బిగించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. గాజా శాంతి ప్రణాళిక మొదటి దశను స్వాగతించారు. గాజా ప్రాంతంలో శాశ్వత శాంతి వైపు ఇది తొలి అడుగు అని మోదీ అభివర్ణించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు ఃఱఔ ఛానల్ ఫోలో అవ్వండీటి దశ ఒప్పందాన్ని మేము స్వాగతిస్తున్నాము. ఇది ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు బలమైన నాయకత్వానికి ప్రతిబింబం కూడా' అని మోదీ పేర్కొన్నారు గాజా ప్రజలకు మానవతా సహాయం చేయడంతో పాటు, బందీలను విడుదల చేయడం వల్ల వారికి ఉపశమనం లభిస్తుందని, ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి పునాది పడుతుందని ప్రధానమంత్రి మోదీ చేశారు.బందీలను విడుదల చేయడానికి, దళాలను పాక్షికంగా ఉపసంహరించుకోవడానికి ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా వెల్లడించిన సంగతి తెలిసిందే

అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో జగన్

బలప్రదర్శన కోసమే పర్యటనలు
పిపిపి మోడల్‌లో అభివృద్ధి ఎందుకు తప్పో చెప్పాలి
జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,అక్టోబర్9 :(శ్రీచక్ర) అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కోర్టుల్లో పిటిషన్లు వేసిన సందర్భాలూ చాలా ఉన్నాయన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. పేదలకు మంచి చేయాలనే పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. మెడికల్ కళాశాల్లో ఎన్ని మొండి గోడలు ఉన్నాయో అందరూ చూశారు. పీపీపీ విధానంలో ప్రైవేటుకు అమ్మేస్తున్నారంటూ వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు. శాసనసభ, మండలిలో చర్చకు రమ్మంటే పారిపోయారు. కేవలం అబద్దాలే ఆలంబనగా జగన్ ప్రచారం చేస్తున్నారు. నర్సీపట్నం పర్యటనకు కారణమేంటో జగన్ స్పష్టంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. ప్రజల్ని రెచ్చగొట్టేలా బలప్రదర్శనకే ఆయన పర్యటించారు తప్ప ప్రజలపై ప్రేమతో కాదన్నారు. గతంలో అనేక ప్రాంతాల్లో ఆయన పర్యటనకు ఎలా సాగాయో చూశాం. మెడికల్ కాలేజీలపై జగన్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదు. కేవలం ఆర్భాటం, హడావుడి కోసమే పర్యటనలు చేస్తున్నారు. పిపిప మోడల్‌లో యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే ఉంటాయి.. పీపీపీ విధానంతో వచ్చిన నష్టమేంటన్నారు. ప్రైవేటుపరం చేస్తున్నారని చెప్పడం తప్ప.. కాలేజీలకు రూ.8500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా రూ.1,550 కోట్లే వెచ్చించారు. ఒక్క పులివెందుల కాలేజీకే మొత్తం నిధులు ఇచ్చారు. జగన్ రాష్ట్రానికి సీఎంగా చేశారా.. ఒక్క పులివెందులకేనా? వికృత మనస్తత్వం ఉన్న జగన్‌కు ఏపీ అభివృద్ధి కావడం ఇష్టం లేదు. 5.కి.మీకు హెలికాప్టర్‌లో వెళ్లిన ఆయన.. 60కి.మీ రోడ్డుపై వెళ్లేందుకు అనుమతి అడుగుతున్నారు. విశాఖలో గతంలో ఎన్ని దారుణాలు చేశారో ప్రజలు చూశారు.

లోకేశ్‌ను కలిసిన నంబూరి కుటుంబ సభ్యులు

టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ

అమరావతి,అక్టోబర్9 తెదేపా కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో తెదేపా నేత నంబూరి శేషగిరిరావు గట్టిగా పోరాడి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. నంబూరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు గురువారం నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే నంబూరి శేషగిరిరావు ఎదురు తిరిగి పోరాడిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి నారా లోకేశ్ పిలిపించుకుని మాట్లాడారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

సంపాదకీయం

పాపం చిన్నారులు

చూస్తూ చూస్తూ విషాన్ని ఎవరూ తాగరు. ఎదుటివారు తాగాలని కూడా కోరుకోరు. కానీ మన ప్రభుత్వాలు అలా చూస్తూ ఇక ఉండిపోయాయి. సిరప్ రూపంలో ఉన్న విషం తాగుతుంటే నిశ్శబ్దాన్ని నటించాయి. ఫలితంగా చాలా మంది పిల్లల ప్రాణాలు గాలిలోఎ కలిసిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వానిది సింహభాగం తప్పుంటే.. తయారుచేసిన కంపెనీ, రాసిన వైద్యులు ఈ దారుణంలో పాలుపంచుకున్నారుప్రస్తామన దేశ వ్యాప్తంగా ఇప్పుడు కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఈ సిరప్ తాగి మన దేశ వ్యాప్తంగా 15 మంది చిన్నారులు బలయ్యారు. వీరంతా కూడా ఐదు సంవత్సరాలలోపు వారే. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లో ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయి. వాస్తవానికి దగ్గు మందులు రసాయనాలు కలపడం నిషేధం. కానీ ఆ కంపెనీ ఆ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కింది. అంతేకాదు అడ్డగోలుగా కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ లు విక్రయించింది. వైద్యులకు తాయిలాలు ఎర వేసి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను పిల్లలు తాగేలా చేసింది.మొదట్లో కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ తాగిన పిల్లలు బాగానే ఉన్నారు. ఆ తర్వాత అందులో ఉన్న రసాయనాలు వారి శరీరాల మీద ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. దగ్గు తగ్గడం మాట అటు వంచితే.. చివరికి వారి ప్రాణాలు పోయాయి. 2022లో మన దేశం నుంచి కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ గాంబియా దేశానికి ఎగుమతి అయ్యాయి. అక్కడ దాదాపు డజన్ మంది పిల్లలు చనిపోయారు. అయినప్పటికీ ఆ దారుణం నుంచి మన దేశం పాఠాలు నేర్చుకోలేదు. దీనికి తోడు ఔషధాల తయారీలో వ్యవస్థాపరమైన లోపాలు ప్రజల ప్రాణాలను ఎలా తీస్తున్నాయో ఈ ఉదంతం బయటపెట్టింది. దీనిపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలైంది.కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ విషయంలో అడుగడుగున ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ కంపెనీకి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చింది. అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం విఫలమయ్యారు. కోల్డ్ రిఫ్ కాఫ్ సిరప్ ను తమిళనాడు రాష్ట్రానికి చెందిన శ్రీ సన్ అనే కంపెనీ తయారు చేసింది. ఈ కంపెనీ నిబంధనలు పాటించకపోగా.. ప్రమాదకర రసాయనాలను కలిపింది. వీటివల్ల చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ రసాయనాల వల్ల చిన్నారులు మెల్లిమెల్లిగా మరణానికి దగ్గరయ్యారు. పిల్లల ప్రాణాలు పోవడంలో అధికారులు, ప్రభుత్వం, శ్రీ సన్, వైద్యులు అందరూ భాగస్వాములేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఆ కంపెనీ పై చర్యలు తీసుకొని.. చనిపోయిన పిల్లల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయికలుషితమైన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ కారణంగా సుమారు 20 మంది పిల్లలు మరణించిన తరువాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. ఔషధ ఉత్పత్తుల కోసం కఠినమైన పరీక్షా ప్రోటోకాల్లను అమలు చేయాలని సూచించింది. ముడి పదార్థాలు, తుది ఉత్పత్తులు రెండింటినీ క్షుణ్ణంగా బ్యాచ్ పరీక్ష చేయడం, డ్రగ్స్ నిబంధనల ప్రకారం భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం, ఆమోదించబడిన విక్రేతల నుండి ప్రత్యేకంగా పదార్థాలను సోర్సింగ్ చేయడం అత్యవసరమని రెగ్యులేటర్ పేర్కొంది.చింద్వారా జిల్లాలో బాధిత పిల్లలు తీసుకున్న కోల్డ్రిఫ్ సిరప్లో ప్రమాదకరమైన స్థాయిలో డైథిలిన్ గ్లైకాల్ ఉందని, దాదాపు 500 రెట్లు ఎక్కువగా ఉందని దర్యాప్తులో తేలింది. మూత్రపిండాల వైఫల్యానికి కారణమయ్యే ఈ విషం కనీసం ఆరుగురు పిల్లలను తీవ్ర అనారోగ్యానికి గురిచేసింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఇవ్వడానికి అనుమతి లేనప్పటికీ, సిరప్ పెద్ద స్థాయిలో విక్రయించారు.పిల్లల మరణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు డ్రగ్ ఇన్స్పెక్టర్లను, ఒక డిప్యూటీ డైరెక్టర్ను సస్పెండ్ చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరించారనే అభియోగంతో రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ను బదిలీ చేసింది. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. తమిళనాడుకు చెందిన దగ్గు సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు. అదనంగా చింద్వారా పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రవీణ్ సోని అరెస్టు చేయబడ్డాడు, అతని కుటుంబ క్లినిక్ను సీల్ చేశారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అతన్ని సమర్థించింది, మూల కారణం ఔషధ కంపెనీ లోపాలు, ఔషధ పర్యవేక్షణలో వ్యవస్థాగత బలహీనతలు అని పేర్కొంది.డ్రగ్స్ రూల్స్లోని 74(ఇ), 78(ఇ)(తితి) నిబంధనలను ప్రస్తావిస్తూ.. తనిఖీ సమయంలో ప్రతి బ్యాచ్ ఔషధాన్ని పర్యవేక్షించడం, తయారీదారులు వివరణాత్మక పరీక్ష రికార్డులను నిర్వహించేలా చూసుకోవడం రాష్ట్ర డ్రగ్ కంట్రోలర్ల బాధ్యత అని డైరెక్టరేట్ గుర్తు చేసింది. విడుదల ముందు పరీక్ష లేకుండా మెటీరియల్ సమగ్రతను నిర్ధారించడానికి కొనసాగుతున్న తనిఖీలు, విక్రేత ధృవీకరణ అవసరమని తెలిపింది.

అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, అక్టోబర్ 09 (శ్రీచక్ర): అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కి సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఆరా తీశారు... ఆర్ అండ్ బి ఎస్ఈ స్పందిస్తూ ప్రధాన మంత్రి కొరకు 3 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రావెల్ వేశామని, మెటల్ లేయర్, బిటి లేయర్ వేయాల్సి ఉందని, దీనిని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.... రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. 11 పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలిగించే పనులు, లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11 వ తేదీ నాటికి పూర్తి చేయాలని వేయాలని కలెక్టర్ పార్కింగ్ ఇంచార్జి లు గా ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ , పంచాయతి రాజ్ ఎస్ఈ, హౌసింగ్ పిడి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ లను ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశంలో మెడికల్ క్యాంప్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఫైర్ ఇంజన్, టాయిలెట్, అంబులెన్స్ లు, తాగు నీరు ఏర్పాటుచేయాలని, వాటికి ప్లేస్ రిజర్వ్ చేసి పెట్టుకోవాలన్నారు.. పార్కింగ్ ప్రదేశంలో షామియానా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు... పార్కింగ్ ఏరియా, వెన్యూ, రోడ్ రూట్, ఫుడ్ లొకేషన్ ప్రదేశాల్లో బాగా కనిపించే విధంగా పెద్ద పెద్ద సైన్ బోర్డు లను పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అదే విధంగా పార్కింగ్ ప్రదేశంలో, నన్నూరు టోల్ గేట్ వద్ద కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.. డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ బాగా చేయించాలన్నారు. టాయిలెట్ ల ఏర్పాటు గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆరా తీశారు.. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికి 94 టాయిలెట్ లను పెట్టడం జరిగిందని, 15 వ తేది నాటికి అన్ని టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కి వివరించారు... 12 వ తేది లోపు అవసరమైనస్ట్రక్చర్ ఏమైనా ఉంటే తెప్పించుకోవాలని, 14 వ తేదీన రిహార్సల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్యం పనులు బాగా జరగాలని, 11 వ తేది నుండి రాత్రి కూడా షిఫ్ట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. 16 వ తేదీన ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 3 ట్రాక్టర్ లను పెట్టీ నార్మ్ ప్రకారం శానిటేషన్ సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీపీఓ ను ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది యూనిఫాం లు వేసుకునే విధంగా చూసుకోవాలన్నారు. రోడ్డు పై ఉన్న డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ పనులు చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బస్సులో ప్రజలకు భోజనాలు అందించడంతో పాటు త్రాగు నీరు బాటిల్ లను కూడా ప్రజలకు అందచేయాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఒకొకరికి 3 లీటర్ లు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.... నన్నూరు టోల్ ప్లాజా దగర నుండి 8 అప్రోచ్ రోడ్ల దగర పాయింట్ లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు మజ్జిగ, త్రాగు నీరు అందచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 2 అంబులెన్స్ లు, మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు. గ్యాలరీ లలో ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు పారా మెడికల్ స్టాఫ్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ గుర్తించిన 4 ఆసుపత్రులలో కావలసిన పరికరాలు,,అవసరమైన ఎమర్జెన్సీ మందులు ఉన్నాయా? లేదా? వెరిపై చేసుకోవాలని అదే విధంగా దగ్గర్లో మందులు ఏవైనా ఎక్స్పైర్డ్ ఉంటే వాటిని రీప్లేస్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.. 12 వ తేది నాటికి 20 బెడెడ్, 10 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధం చేయాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ డాక్టర్లు, స్పెషలిస్ట్ డాక్టర్ లను, మెడికల్ సిబ్బంది ఆసుపత్రిలో ఉండాలన్నారు..కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజ్ కి కుడి వైపున ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. 16 వ తేదీన అవసరమైన ఫైర్ ఇంజన్ వాహనాలను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు..ప్రస్తుతానికి ఒక మినీ ఫైర్ ఇంజన్ వాహనాన్ని నన్నూరు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. హెలిప్యాడ్, సభ ప్రాంగణం, గ్రీన్ రూమ్, లైవ్ కవరేజ్ కి అవసరమైన నెట్ కనెక్షన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి ఎస్ ఎన్ ఎల్ అధికారులను ఆదేశించారు... మెడికల్ క్యాంప్, తాత్కాలిక ఆసుపత్రి లలో విద్యుత్ సౌకర్యం, అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో లైటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. రవాణా కి సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని, అదే విధంగా కాన్వాయ్ వాహనాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు. యూనియన్ మినిస్టర్ లు కూడా 6 మంది వచ్చే అవకాశం ఉందని, అందుకే స్పేర్ గా కాన్వాయ్ వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య తదితరులు పాల్గొన్నారు..

లాడ్జీలలో , చెక్ పాయింట్లలలో ముమ్మరంగా తనిఖీలు

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 16న కర్నూలు కు ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా కర్నూలు పట్టణ సరిహద్దులలో మరియు ప్రధాన మార్గాల్లో చెక్పాయింట్లు ఏర్పాట్లు చేసి తనిఖీలు చేపట్టాలని, లాడ్జీలలో తనిఖీలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పూల్లూరు టోల్గెట్ కర్నూలు త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నంద్యాల చెక్ పోస్టుకర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఉల్చాల రోడ్డు జంక్షన్, గుత్తి పెట్రోల్ దగ్గర ఓర్వకల్లు పోలీసుస్టేషన్ పరిధిలోని నన్నూరు టోల్ గేట్ దగ్గర చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ చెక్ పాయింట్ల లలో , లాడ్జీలలో పోలీసు అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు అనుమానిత వ్యక్తులను లేదా వస్తువులను గుర్తించడానికి పకడ్బందీగా తనిఖీలు చేపట్టారు. ప్రధానమంత్రి పర్యటించే మార్గాల్లో, ముఖ్యంగా సందర్శించే ప్రాంతాల చుట్టూ కర్నూలు పోలీసులు నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.

ఏరియా ఆసుపత్రిలో బాణాసంచా మృతదేహాల పరిశీలన

మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం బాణసంచా తయారీ కేంద్రాలపై విస్తృత తనిఖీలు ఎనిమిదికి చేరుకున్న మృతుల సంఖ్య.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, అక్టోబర్ 9(శ్రీచక్ర)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం శ్రీ లక్ష్మి గణపతి బాణాసంచా కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన పార్థివ దేహాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం రామచంద్రపురంలోని ఏరియా ఆసుపత్రిలో పరిశీలించారు. బాణా సంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరు పోవడం పట్ల మంత్రి సుభాష్ విచారం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ బాణాసంచా కేంద్రం వద్ద శాంపిల్స్ సేకరించి విజయవాడ పోరెన్సిక్ ల్యాబ్ కు తరలించామన్నారు. బాణాసంచా తయారీకి సంబందించిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికి ఈ ప్రమాదం జరగడం, ఈ ప్రమాదం లో యజమానితో సహా ఎనిమిది మంది మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బాణాసంచా తయారీ కేంద్రం తమ శాఖ పరిధిలోనికి రాకపోనప్పటికి మృతుల కుటుంబాలకు ఎస్ డి ఆర్ ఎఫ్, ఇన్సూరెన్స్, చంద్రన్న భీమా తదితర పధకాలతో ప్రభుత్వపరంగా ఆదుకుంటా మన్నారు. దీపావళి సందర్భంగా బాణాసంచా తయారీ కేంద్రాల యజమానులు అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు, విస్తృత తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. మంత్రి సుభాష్ వెంట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

తిరుపతి,అక్టోబర్ 09(శ్రీచక్ర)ఏపీ సచివాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం సానుకూల ప్రజా దృక్పథం,ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, సీజనల్ వ్యాధులు,డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలు,ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (పీఎంఏజివై) పురోగతి,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపుపై సమీక్ష, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాన్ని తొలగించడం,పెన్షన్ల పునఃమూల్యాంకనం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డిఏంఅండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి,పౌర శాఖ అధికారి రాజు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు,ఏ.పి ఎస్.పి డి.సి.ఎల్ అధికారులు, పాల్గొన్నారు.

కోట లో న్యూరాలజీ వైద్య శిబిరం...,

నరాల వ్యాధులతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలి...,జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ వెల్లడి..,

కోట అక్టోబర్ 9 (శ్రీ చక్ర): కోట మండలంలోని ఎన్ సి ఆర్ నగర్ లోని జనతా క్లినిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు నెల్లూరు కిమ్స్,బొల్లినేని హాస్పిటల్ నెల్లూరు నుండి అనుభవం ఉన్న న్యూరాలజస్ట్ డాక్టర్ వి.అభినయ రెడ్డి వస్తున్నట్లు స్థానిక జనతా క్లినిక్ డాక్టర్ జగదీష్ తెలిపారు. అదేవిధంగా ప్రతినెల రెండవ శుక్రవారం కోట లోని జనతా క్లినిక్ ఆసుపత్రి లో అందుబాటు లో ఉంటారన్నారు.మెదడు, వెన్ను, నరాలు,కండరాలు, సంబంధిత నరాలకు చెందిన వ్యాధులతో బాధపడుతుండే వారు వెంటనే చికిత్స లు చేసుకుని ముందుస్తుగా మందులు వాడుకోవచ్చు నన్నారు. ఈ అవకాశాన్ని నరాల వ్యాధులతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఏరియా ఆసుపత్రిలో గర్భిణీలకు పాలు,రొట్టె పంపిణీ.

రామచంద్రపురం, అక్టోబర్ 9(శ్రీచక్ర) రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో శ్రీ పోలిశెట్టి లక్ష్మిసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ ,సూచన మేరకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పాలు ,రొట్టెలు పంపిణీ చేశారు.ఈమేరకు గురువారం రామచంద్రపురం ఏరియా హాస్పిటల్లోపట్టణ జనసేన నాయకుల పర్యవేక్షణలో, ప్రతి నెల 9వ తేదీన పంపిణీ చేసే విధంగా పాలు,రొట్టెలు,యధావిధిగా గురువారం గర్భిణీస్త్రీలకు, బాలింతలు తోపాటు,పలువురు ఇతర రోగులకు సైతం అందించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్,పట్టణ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, పెద్దబాబు, వెల్ల సురేష్, పలువురు జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

ప్రధాని బహిరంగ సభకు మెప్మా సభ్యులు తరలి రావాలి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసులు

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన నంద్యాల రోడ్డులోని రాగమయూరి గ్రౌండ్స్ వద్ద నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి తీసుకోవలసిన ఏర్పాట్లపై, మెప్మా ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. బహిరంగ సభకు మెప్మా గ్రూప్ మహిళలను విస్తృతంగా సమీకరించాలని ఆర్పీలను ఆదేశించారు. ప్రతి సమాఖ్య నుండి కనీసం 150 మంది సభ్యులను సమీకరించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి సమాఖ్యకు 3 బస్సులు కేటాయించగా, ప్రతి బస్సులో ఒక ఆర్పి, ఒక జీఎస్‌డబ్ల్యూ (జీఎస్వీ) సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల కోసం అవసరమైన ఆహారం, తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఆర్పి తమ పరిధిలోని గ్రూపులలో రోజుకు 10 గ్రూపుల చొప్పున సమావేశాలు ఏర్పాటు చేసి, కార్యక్రమ వివరాలు తెలియజేసి, సభకు అందరూ హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. సభలో పాల్గొనేందుకు మహిళలకు అవసరమైన ఏర్పాట్లు సమయానుసారం పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ మురళి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, టీఎంసీలు సుధాకర్, భారతి, సీఓలు మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు మారడం లేదు

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు: రాష్ట్ర మంత్రి టి.జి భరత్

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే తప్పుచేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ నేతల ఆగడాలన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందజేత

కోట అక్టోబర్ 9 (శ్రీ చక్ర): కోట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ కలసి డోర్ టూ డోర్ తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం తగ్గించిన జి ఎస్టీ రేట్లను ప్రజలకు వివరిస్తూ జి ఎస్టీ కరపత్రాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్తివేడు ఇంచార్జ్ శ్రీపతి బాబు, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా రైతు విభాగ కార్య నిర్వాహక కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు దారా సురేష్,టీడీపీ సీనియర్ నాయకులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,చిట్టి, వంశీ,నీలేష్,తెదేపా నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై చంద్రబాబు చిన్న చూపు :మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

నంద్యాల, అక్టోబర్ 9 (శ్రీచక్ర): నంద్యాల జిల్లా వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ ముఖ్య నేతలతో కలిసి గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో కొనసాగించారు. ఎస్సీల సంక్షేమం కోసం వేల కోట్లను ఖర్చు చేసిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. దళితులపై చంద్రబాబు చిన్నచూపు చూస్తున్నారు. అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. ఓర్వకల్లు మండలంలో పాలకొలను గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన రమేష్ పై అక్రమ కేసు నమోదు చేశారు. ఎస్సీ సోదరులకు మేము తోడుగా ఉంటామని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు,నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి దార సుధీర్. మరియు వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు, ఎస్సీ విభాగంలో వివిధ హోదాల్లో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణ అవగాహనపై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వైద్యుల సాహసం సైకిల్ యాత్ర అభినందనీయం

వైద్యుల సాహస సైకిల్ యాత్రకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశ్మీర్ నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. నేటికీ సుమారు 3 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ప్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బి పి, షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్ష్యణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ప్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

ప్రధాని పర్యటన కు పకడ్బందీ భద్రత ఏర్పాట్ల పై సమీక్ష

కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు , ఓర్వకల్లు మండలం , నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో బహిరంగ సభ ప్రాంతం దగ్గర ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై గురువారం సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి సెక్టారు కు ఇంచార్జ్ లుగా , భద్రతా పర్యవేక్షణ అధికారులుగా పోలీసు ఉన్నతాధికారులు ఉంటారన్నారు. సిఐలు, ఎస్సైలు లైజనింగ్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. భద్రతా పరంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం వినియోగించాలన్నారు.అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాలు , వివిఐపి కాన్వాయ్ పర్యటించే ప్రాంతాలు, వివిఐపి గ్యాలరీలు, పబ్లిక్ గ్యాలరీల ను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు , స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

ఆదోని సబ్ కలెక్టర్ బదిలీ

ఎమ్మిగనూర్, అక్టోబర్, 9 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లా ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ గా పనిచేస్తున్న మౌర్య భరద్వాజ్ ను శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గా బదిలీ చేశారు.

విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

ముమ్మరంగా బాంబ్ స్క్వాడ్ పోలీసుల తనిఖీలు

కర్నూలు, అక్టోబర్ 9 (శ్రీచక్ర): విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గురువారం కర్నూలులో భారతదేశ ప్రధానమంత్రి పర్యటన సంధర్భంగా ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు ఉ రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా గస్తీని పటిష్ట చేశారు. పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.

టీడీపీ నుండి వైఎస్ఆర్సిపి లోకి భారీగా చేరికలు,

ఎమ్మిగనూరు, అక్టోబర్, 9 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ సారథ్యంలో గోనెగండ్ల మండల అధ్యక్షుడు కె.వి. కృష్ణారెడ్డి,జిల్లా నాయకులు గోనెగండ్ల నాగేష్ నాయుడు సమక్షంలో గోనెగండ్ల మండలం "పిల్లిగుండ్ల" గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కందనూలు వెంకటేష్,కురువ రవికుమార్,వలుకూరు శివ,కొమ్మల శేఖర్,కురువ శ్రీనివాసులు,కురువ రాముడు,హరిజన సుధాకర్,హరిజన భాస్కర్,కురువ వెంకటేష్, కురువ పరమేష్,మంగలి సోమన్న,హరిజన ప్రవీణ్, బోయ విష్ణుకుమార్,హరిజన చిన్న దుబ్బన్న తో పాటు మరో 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.బుట్టా రేణుక మాట్లాడుతూ "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తున్న నిజమైన ప్రజా పార్టీ మా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా పనిచేస్తాయని తెలిపారు. రాబోవు 2029 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడమే మన అందరి బాధ్యత అని తెలిపారు. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని కుండ బద్దలు కొట్టి తెలిపారు.

గొల్లపాలెంలో అట్టహాసంగా క్రీడా పోటీలు ప్రారంభం

కాజులూరు, అక్టోబర్ 9(శ్రీచక్ర)స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కాజులూరు మండల స్థాయి బాలుర క్రీడా పోటీల ఎంపికలు గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈపోటీలను ఎంపిడివో జె. రాంబాబు ప్రారంభించారు. కాజులూరు మండల పరిధిలోగల అన్నీ ఉన్నత పాఠశాలల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలు త్వరలో కాకినాడలో జరిగే డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ జి సునీల్ కుమార్ ఈసందర్భంగా తెలిపారు. ఈసందర్భంగా గొల్ల పాలెం గ్రామానికి చెందిన వడ్డి శ్రీను 5 వేల రూపాయల స్పోర్ట్స్ కిట్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న దాతలను ఎంపిడివో రాంబాబు చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంఇవో2 జాన్ , గ్రామ సర్పంచ్ ప్రసన్న మౌనిక, హెచ్ ఎం సుశీలా మణి , సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ ,స్కూల్ చైర్మన్ శివ శంకర్,రామారెడ్డి , అంగర శ్రీను తోట కృష్ణ , నక్క శ్రీను ,దీవెన మెడికల్స్ వెంకన్న బాబు , సోమలమ్మ ,మాజీ సర్పంచ్ ఖ బాబురావు ,పలివెల రాజు, అత్తిలి వెంకట రమణ,చిన్నా డాక్టర్ , సెక్రటరీ రవి ప్రసాద్, మండల పీడీ లు తదితరులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు

పేర్రాజు పంతులు కళాశాలలో జిఎస్టీపై సెమినార్

రామచంద్రపురం, అక్టోబరు 9(శ్రీచక్ర)కృతి వెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురం నందు జిఎస్టీ 2.0 ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో జీఎస్టీ వల్ల వచ్చే ఆర్థిక సంస్కరణలు ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు. గురువారం పరిశ్రమ ,వ్యాపారం, సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమలు నూతన ఆవిష్కరణలు సంస్థలు మరియు ఉద్యోగితులపై నూతన జీఎస్టీ 2.0 ప్రభావం అనే అంశం మీద సెమినార్ నిర్వహించారు. ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ కాకినాడ బి.ఎస్. సీతాపతి విద్యార్థులను ఉద్దేశించి, జీఎస్టీ ప్రారంభానికి ముందు, ప్రారంభించిన తర్వాత మరియు ప్రస్తుతం వచ్చిన నూతన సంస్కరణలు విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎకనామిక్స్ అధ్యాపకులు బి.రవికుమార్, కామర్స్ అధ్యాపకులు ఆర్.వెంకటేశ్వర్లు ,జి.ఎస్. దుర్గారావు, జే. రాజేష్ ,హిందీ విభాగాధిపతి డాక్టర్ఎన్వి.రమణ తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐక్యరాజ్యసమితి సమావేశా ల్లో భారత ప్రతినిధిగా పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

పెద్దపల్లి ,ఐక్యరాజ్యసమితి సమావేశా ల్లో భారతదేశం తరపున పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ప్రాతినిధ్యం వహించారు. న్యూయార్క్‌లో జరుగుతున్న 80వ ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధి బృందంతో కలిసి పాల్గొన్నారు. ఇందులో సీనియర్ పార్లమెంటరీ నేతల నేతృత్వంలో భారత శాశ్వత మిషన్ వద్ద వివిధ అంతర్జాతీ య సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు, థీమ్ ఆధారిత చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య విలువలు, సంభాషణ, సమానత్వం, సహకార భావనలను ప్రతిబింభించేలా తెలియజెప్పారు. ఈ సదర్శనలో ప్రధానమైన అంశాలపై చర్చలు జరిగినట్లు పేర్కొన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, పేదరిక నిర్మూలన, వాతావరణ మార్పు, శుద్ధ శక్తి వనరుల సమాన ప్రాప్తి, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి, ప్రపంచ శాంతి, భద్రత రక్షణ సహకారంపై చర్చినట్లు తెలిపారు. భారతదేశాన్ని ఐక్యరాజ్యసమితిలో ప్రాతినిధ్యం వహించడం తనకు గర్వకారణమన్నారు. మన దేశ శాంతి, సమానత్వం, విద్య, స్థిరమైన అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతుందన్నారు. ఒకే ప్రపంచమంతా వసూదైక కుటుంబంలా ఉండాలనే దృక్పథంతో భారతదేశం ప్రపంచ ఐక్యతకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. దశాబ్ద కాలం తర్వాత భారత పార్లమెంట్ నుండి మల్టీ-పార్టీ ప్రతినిధి బృందం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల్లో పాల్గొనడం చారిత్రాత్మక పరిణామంగా భావించబడుతోందని అన్నారు.

జీఎస్టీ సూపర్ సేవింగ్ పై రామచంద్రపురంలో అవగాహన ర్యాలీ

రామచంద్రపురం, అక్టోబర్ 9(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈమేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రంలో నందు, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు, ప్రైవేట్ హాస్పిటల్ నందు జిల్లా వ్యాప్తంగా 412 జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మందులు, వైద్య పరికరాలపై జిఎస్.టి రేటు తగ్గించడం వలన ప్రజలకు కొంత మేర సోమ్ములు ఆదా అవుతుందని, ఆరోగ్య సంరక్షణ మరింత సులభంగా ఉంటుందని , 33 రకాల లైఫ్ సేవింగ్ మందులు గతంలో 12% జి ఎస్ టి ఉండేదని , ప్రస్తుతం జి ఎస్ టి జీరోచేశారని, ఇతర మందులు తోపాటు వైద్య పరికరాలు, కళ్ళజోళ్ళు, కాంటాక్ట్ లెన్స్, మొదలగు వాటిపై గతంలో 12% జి ఎస్ టీ ఉండేదని ప్రస్తుతం 5% తగ్గించారని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్య భీమా గతంలో 18% జి ఎస్ టి ఉండేదని ప్రస్తుతం ఆరోగ్య భీమా కు జి ఎస్ టి తీసివేశారని అందువల్ల తక్కువ అమౌంట్ తో ఆరోగ్య భీమా పొందవచ్చునని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ జి ఎస్ టి తగ్గింపులను ఉపయోగించుకుని ప్రజలు ఆరోగ్య సంరక్షణ పొందాలని తెలిపారు. తదుపరి మోడరన్ వీధి వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరబాబు ,, డాక్టర్ డి హేమ సుధీర్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్ బి మరియమ్మ మరియు మెడికల్ షాప్ యజమానులు, ఇన్సూరెన్స్ కంపెనీ వారు, ఆరోగ్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.అలాగే సూపర్ జీఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రామచంద్రపురం నందు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి వి వి సత్యనారాయణ , జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ వీరబాబు అవగాహన సదస్సు, మరి ర్యాలీలో పాల్గొన్నారు.

బొబ్బేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి అనుమతించాలి

అంబేద్కర్ ను అవమానించిన సొసైటీ కార్యదర్శి మస్తాన్ రావు పై కేసు నమోదు చేయాలి

దళిత నేత నీలం డిమాండ్

మార్టూరు 09 బొబ్బేపల్లి మాదిగ పల్లె లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు అనుమతించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు బుధవారం బాపట్ల జిల్లా మార్టూరు మండలం బొబ్బేపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో తలెత్తిన వివాద స్థలాన్ని స్థానిక కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయమై జరిగిన విషయాలన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బేపల్లి గ్రామంలో మాదిగపల్లి ఎదురుగా శిధిలాంలో ఉన్న కోపరేటివ్ సొసైటీ ముందు రోడ్డు మార్జిన్ మార్గంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుకున్నారు ఈ విషయం తెలిసిన సొసైటీ కార్యదర్శి కమ్మ మస్తాన్ రావు మాదిగలు చెట్ల నీడలో అరుగులను మీద కూర్చుంటున్నారని ఆ చెట్లును కూడా కొట్టించి అంబేద్కర్ ఏమన్నా దేవుడా మాల మాదిగల కి ఇది ఒక పని అయ్యింది పని పాట లేకుండా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే మీ అంతు తేలుస్తామని బెదిరించాడు సదరు స్థలములో సుమారు నాలుగు సీసీ కెమెరాలను పెట్టించాడు అంబేద్కర్ ఏర్పాటు విషయమై సొసైటీ కార్యదర్శి కమ్మ మస్తాన్రావు అంబేద్కర్ ను అవమానించిన ఘటనపై తమను దూషించిన విషయమై బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు సోమవారం గ్రీవెన్స్ లో మాదిగ పెద్దలు ఫిర్యాదు చేశారు ఈ ఘటన మీద విచారణ జరపాలని నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ విషయం తెలిసిన దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేందర్ రావు కాకుమాను రవి అంకం కిరణ్ కుమార్ తో కలిసి బుధవారం సాయంత్రం బొబ్బేపల్లి గ్రామానికి వచ్చి అంబేద్కర్ విగ్రహ స్థలా ఏర్పాటు గురించి మాదిగ పల్లి వాసులతో చర్చించారు పంచాయతీకి అదేవిధంగా ఆర్ అండ్ బి కి పర్మిషన్ కోసం అర్జీ పెట్టుకోవాలని పెద్దలు సూచించారు పల్లె వాసులంతా ఐక్యంగా ఉండి అంబేద్కర్ విగ్రహం నిర్మించుకోవాలని అధికారుల వల్ల వచ్చే ఆటంకాలను అధిగమించాలని తెలిపారు జాతీయ రహదారుల్లో దివంగత ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రుల విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న గ్రామాల్లో అడుగడుగునా వారి విగ్రహాలు ఉన్నాయన్నారు కానీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు మాత్రం అనుమతులు లేవని అడుగడుగునా గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ లు ఆటంక పరుస్తున్నారు అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు ఆటంకపరిచిన అధికారుల మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులైన దుడ్డు వీరయ్య మాడుగుల వసంతరావు చింతలపూడి ప్రేమ్ కుమార్ అనపర్తి రామారావు జ్యోతి పోతులూరి అల్లాడి ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

స్వర్ణాంధ్ర లక్ష్యంతో అభివృద్ధి దిశగా ప్రభుత్వం...

కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల, అక్టోబర్ 9 బాపట్ల జిల్లా చీరాల లో ఏరియా వైద్యశాలలో నిర్వహించిన జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు ఆర్థిక భారం తగ్గించనున్న ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తోందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం చీరాల ఏరియా హాస్పిటల్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి జీఎస్టీ 2.0 పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ తెన్నేటి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం విస్తృత చర్యలు చేపడుతోందని అన్నారు. వైద్య పరీక్షలు, ప్రాణాధార మందులపై జీఎస్టీ శాతం తగ్గిన విషయం ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు, మందులపై కూడా జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రభుత్వం గణనీయమైన ఉపశమనం కల్పించిందన్నారు. హాస్పిటల్ మందుల దుకాణాల ముందు జీఎస్టీ తగ్గింపు శాతం వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజలు తమ కుటుంబ అవసరాలకు తగ్గించిన జీఎస్టీ లాభాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దాలనే ప్రధాని మోదీ దిశానిర్దేశాల ప్రకారం, ఆ దిశగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "స్వర్ణాంధ్ర" లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 కింద ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య సేవల్లో జీఎస్టీ బెనిఫిట్లను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.సామాన్య ప్రజలు చేసుకునే భీమాపై జీఎస్టీని 18 శాతం నుండి సున్నా శాతానికి, దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన ప్రాణాధార మందులపై 12 శాతం నుండి 5 శాతానికి ప్రభుత్వం తగ్గించిందని వివరించారు.జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమాలు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు దేశవ్యాప్తంగా కొనసాగుతాయని, జిల్లాలో వారం రోజుల పాటు షాప్ ఫెస్టివల్స్ నిర్వహించనున్నామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. తదుపరి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, కలెక్టర్ వినోద్ కుమార్ కలిసి చీరాల ఏరియా హాస్పిటల్‌లో జరుగుతున్న సదరమ్ క్యాంపును పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డిప్యూటీ కమిషనర్ కృష్ణ, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల శ్రీనివాసరావు, ఆర్డీవో చంద్రశేఖర్, తహసిల్దార్ గోపికృష్ణ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొరిశపాడు గ్రామంలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం.ప్రజలను చైతన్య పరిచిన అధికారులు

కొరిశపాడు, అక్టోబర్ 9 బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, కొరిశపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం వస్తు, సేవల పన్ను (జి.ఎస్.టి) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాల సద్వినియోగం, పన్ను చెల్లింపుల ప్రాముఖ్యత, పారదర్శక వ్యవస్థ రూపకల్పనలో (జి.ఎస్.టి) పాత్ర వంటి అంశాల పై విపులంగా వివరణ ఇవ్వడం జరిగింది. జి.ఎస్.టి ప్రవేశం దేశ ఆర్థిక వ్యవస్థకు మైలురాయిగా నిలిచిందని, వ్యాపారాలు, సేవలు అందరికీ ఒకే పన్ను విధానం కిందకి రావడం వల్ల పారదర్శకత పెరిగిందని అధికారులు పేర్కొన్నారు.ఎం.పీ.డీ.వో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. "ప్రతి పౌరుడు పన్నులు చెల్లించడం ద్వారా దేశ అభివృద్ధికి భాగస్వామి అవ్వాలి. వ్యాపారులు (జి.ఎస్.టి) నిబంధనలు పాటించడం ద్వారా శిక్షార్హ చర్యల నుండి తప్పించుకోవచ్చు" అని తెలిపారు. గ్రామీణ ప్రజలలో పన్ను అవగాహన పెంపొందించడం ముఖ్యమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చోట్ల నిర్వహిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పీ డీ.వో సార్ చంద్రసేన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య విభాగ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచిన బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు

వినుకొండ అక్టోబర్ 09) స్థానిక నరసరావుపేట రోడ్డు లోని ఎన్ఎస్పి జడ్పీ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటల పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ, యోగ, షటిల్ ,బ్యాట్మెంటన్ విభాగాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ఎన్నికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో సెలెక్ట్ అయిన విద్యార్థులు డివిజన్ పరిధిలో ఆడుతారని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని అన్నారు. అనంతరం ఎన్నికైన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఏటీపీ యోగయ్య, పి.ఈ. టి. జోనా నాయక్,ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీరాలలో బాల బాలికల జిల్లా స్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక

చీరాల అక్టోబర్ 9 చీరాల స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్‌కళాశాలలో చీరాల నందు శుక్రవారం అండర్ 19 బాల బాలికల వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు, ఎస్ .జి .ఎఫ్ .జిల్లా కార్యదర్శి ఎం. చింపారెడ్డి గురువారం సంయుక్తకంగా తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఎస్. ఎస్. సి. ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ కార్డుతో హాజరుకావాలని అన్నారు.ఈ క్రీడా పోటీలలో పాల్గొనేవారు 1/1/2007 తర్వాత జన్మించిన వారై ఉండాలని మరియు ఇంటర్మీడియట్ సెకండియర్ లోపు చదువుతున్న వారై ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు9849505567 పిజికల్ డైరెక్టర్ డి.సి.విద్యాసాగర్ ను సంప్రదించాలని వారు తెలిపారు.

13న సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభం

అమరావతి, అక్టోబరు 9,అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 13వ తేదీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సీఆర్డీఏ ఆఫీసు ప్రారంభం కానుంది. ఉదయం 9:54 నిమిషాలకు సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభోత్సవం జరగనుంది. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసును మొత్తం ఏడు అంతస్తులలో నిర్మించారు. 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభం కాగా.. మధ్యలో అధికారం చేతులు మారటంతో పనుల్లో జాప్యం జరిగింది. ఎట్టకేలకు నిర్మాణం పూర్తి చేసుకున్న సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయం.. ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే అమరావతిలో నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. తాజాగా అమరావతిలో ఓ కీలక ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అమరావతిలో సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. వాస్తవానికి ఈ కార్యాలయాన్ని దసరా పండుగ సందర్భంగా ప్రారంభిస్తారని అనుకున్నారు. అయితే వివిధ కారణాలతో కొన్ని రోజులు ఆలస్యమైంది. తాజాగా అక్టోబర్ 13వ తేదీ ఉదయం 9 గంటల 54 నిమిషాలకు అమరావతి సీఆర్‌డీఏ ప్రాజెక్టు కార్యాలయం ప్రారంభించనున్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగనుంది.సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కనే రాయపూడి సమీపంలో సీఆర్డీఏ కార్యాలయం నిర్మించారు. ఆకట్టుకునే ఇంటీరియర్ డిజైన్స్, ఆధునిక నిర్మాణ శైలితో సీఆర్డీఏ ఆఫీసు నిర్మించారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత సీఆర్డీఏ కార్యకలాపాలువిజయవాడ నుంచి అమరావతికి మారనున్నాయి. 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ ఆఫీసు పనులు ప్రారంభించారు. 2019 నాటికి గ్రౌండ్ ఫ్లోర్, ఏడు అంతస్తుల స్ట్రక్చర్ పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. 2024 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన అనంతరం చంద్రబాబు నాయుడు.. అమరావతి పునర్నిర్మాణ పనులకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. 2024 అక్టోబరు నెలలో పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ప్రజాభిప్రాయం ద్వారా పది నమూనాల నుంచి ఒకదానిని ఎంపిక చేశారు. ఆ డిజైన్ ప్రకారం. భవనం ఎలివేషన్ రూపొందించారు.మరోవైపు సీఆర్డీఏ ఆఫీసులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. మొత్తం 4.23 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. బిల్డప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు కాగా.. ఏడు అంతస్తులలో దీనిని నిర్మించారు. ప్రతి అంతస్తూ 33 వేల చదరపు అడుగులు ఉంటుంది. సీఆర్డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్‌లో సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులను ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తారు. సౌండ్ ప్రూఫ్ టెక్నాలజీని ఉపయోగించి ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మించారు.అమరావతిలో ట్రాఫిక్, వాతావరణం, పారిశుద్ధ్యం వంటి అంశాలను ఈ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. సీఆర్డీఏ ప్రాజెక్టు ఆఫీసులోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసే ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో అమరావతిలోని ప్రముఖ నిర్మాణాల మైక్రో డిజైన్లను అందుబాటులో ఉంచుతారు. సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ, ముఖ్యమంత్రి నివాసం, రాజ్ భవన్ వంటి నిర్మాణాలు మైక్రో డిజైన్లను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఉంచుతారు.మొదటి అంతస్తులో సమావేశ మందిరాలు ఉంటాయి. రెండు, మూడు, ఐదు అంతస్తులు సీఆర్డీఏ ఉపయోగించుకుంటుంది. నాలుగో అంతస్తులో సీడీఎంఏ (పురపాలక శాఖ డైరెక్టరేట్), ఆరో అంతస్తులో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏడో అంతస్తులో పురపాలక శాఖ మంత్రి పేషీతో పాటుగా పురపాలక శాఖ చీఫ్ సెక్రటరీ, ప్రజారోగ్య శాఖ ఈఎన్‌సీ, ఇతర కార్యాలయాలు ఉంటాయి.ప్రారంభం తర్వాత, సీఆర్‌డీఏ, ఎఅఅఒ, అఆఓం వంటి విభాగాలు, మున్సిపల్ ఆఫీసులు, ఊనీఆలు ఈ భవనానికి మారుస్తారు. ప్రస్తుతం విజయవాడ లెనిన్ సెంటర్‌లో ఉన్న సీఆర్‌డీఏ తాత్కాలిక కార్యాలయాన్ని ఓఇఖఓంకు అప్పగించనున్నారు.

కూటమిలో చీలిక...

జగన్ లాజిక్ ఇదేనా

విజయవాడ, అక్టోబరు 9,ఏపీలో కూటమి విచ్ఛిన్నం అవుతుందా? మూడు పార్టీల మధ్య చీలిక రానుందా? జగన్ ఇదే అభిప్రాయంతో ఉన్నారా? పార్టీ శ్రేణులకు ఇదే చెప్పారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటే వైసీపీకి కష్టం. పొత్తు విచ్ఛిన్నం అయితే కూటమికి ఇబ్బంది కరం. అయితే ఏపీలో కూటమి విడిపోతుందని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులతో అన్నట్టు వార్తలు వచ్చాయి. ఇటీవల జరిగిన పరిణామాలను ఉదహరిస్తూ.. త్వరలో కూటమి విచ్ఛిన్నం కావడం ఖాయమని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. ఇటీవల జరిగిన పరిణామాలు మాత్రం కూటమికి చేటు తెచ్చేలా ఉన్నాయి.ప్రధానంగా జగన్మోహన్ రెడ్డి మాత్రం అసెంబ్లీలో బాలకృష్ణ వ్యాఖ్యలు, తరువాతి చిరంజీవి చేసిన కామెంట్స్, పవన్ కళ్యాణ్ ఇంటికి చంద్రబాబు వెళ్లడం వంటి వాటితో పొత్తు పెటాకులు అవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఏకకాలంలో ఈ ఘటనలు జరగడం, దానినే జగన్మోహన్ రెడ్డి గుర్తుకు తెస్తూ పొత్తు విచ్ఛిన్నం అవుతుందని చెప్పడం వెనుక బలమైన వ్యూహం ఉన్నట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా తెర వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి ప్లాన్ వేసినట్లు అర్థమవుతుంది. ముఖ్యంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు సొంత కుటుంబ సభ్యుల నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యేలా ప్లాన్ చేసినట్లు స్పష్టమవుతోంది.మెగాస్టార్ చిరంజీవిమృదుస్వభావి. రాజకీయాల్లోకి వచ్చి చేతులు కాల్చుకున్నారు. నాకు ఈ రాజకీయాలు వద్దు అంటూ సినిమాలు చేసుకుంటున్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ రాజకీయాల్లో ఉన్నారు. సినీ పరిశ్రమలోను కొనసాగుతున్నారు. చిరంజీవితో పోల్చుకుంటే బాలకృష్ణకు దూకుడు ఎక్కువ. అదే సమయంలో రాజకీయాల్లో ఉన్న పదవులు, పైరవీలు కోసం ఆశించే మనిషి కాదు. పార్టీ పట్ల అంకిత భావం ఉంది. అయితే అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తనకు అనుకూలంగా మార్చుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. చాలా రకాల నెగిటివ్ ప్రచారం చేసింది. అయితే ఎప్పుడైతే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇంటికి వెళ్లారో.. అప్పటినుంచి కొత్త ప్రచారం అందుకుంది. బాలకృష్ణ చేసిన డ్యామేజ్ ను కంట్రోల్ చేసేందుకు పవన్ కళ్యాణ్ ను చంద్రబాబు కలిసారని కొత్త భాష్యం చెబుతోంది.అయితే చిన్న చిన్న పొరపాట్లు అన్నవి సహజం. అవి చంద్రబాబు తో పాటు పవన్ కళ్యాణ్ కు తెలుసు. ఇప్పటికే వారు ఒక ప్రత్యేక వ్యూహంతో పని చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రానివ్వనని పవన్ కళ్యాణ్ చెబుతూ వచ్చారు. అటువంటిది చంద్రబాబుతో పాటు పవన్ కుటుంబ సభ్యుల ద్వారా.. పొత్తు విచ్ఛిన్నానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే పవన్ కళ్యాణ్ ఊరుకుంటారా? ఈ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఒకవేళ పొత్తు విచ్ఛిన్నం అయితే.. ఆ మరుక్షణం జరిగే పరిణామాలు అటు చంద్రబాబుకు తెలుసు. ఇటు పవన్ కళ్యాణ్ కు తెలుసు. అందుకే అందులో ఎంత మాత్రం నిజం లేదని కొట్టి పారేస్తున్నాయి కూటమి వర్గాలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

మళ్లీ భూసేకరణా...

విజయవాడ, అక్టోబరు 9, అమరావతి రాజధానిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అమరావతిలో భూసేకరణ పై ఫోకస్ చేసింది. రైతులు ఇవ్వని భూములను సేకరించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఈ భూములను ప్రాజెక్టుల అవసరాలకు అనుగుణంగా సేకరించనున్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని వర్తింపజేయనున్నారు. గతంలో నోటిఫై చేసిన 343.36 ఎకరాల భూసేకరణను ఉపసంహరించి.. కోర్టు కేసులను పరిష్కరించడానికి సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ఈ లెక్కన 2800 ఎకరాల భూమి ఇంకా సమీకరణలు ఇవ్వాల్సి ఉంది. గుంటూరు జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.అమరావతి రాజధానికి సంబంధించి భూ సమీకరణలో కొంత భూమి ఇవ్వకపోవడం వల్ల.. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, సంస్థలకు భూ కేటాయింపులు, రైతులకు స్థలాల కేటాయింపు వంటి పనులు ఆగిపోతున్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సమస్యలను అధిగమించడానికి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతోంది. ఎప్పటికీ రాజధాని అమరావతిలో ప్రత్యేక ప్రాజెక్టుల అమలు కోసం కంపెనీల చట్టం కింద ఒక ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు పౌరపాలక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే నిర్ణయించిన ఎనిమిది ప్రాజెక్టులతో పాటు భవిష్యత్తులో చేపట్టే ఇతర ప్రాజెక్టులు కూడా నిర్వహించనుంది. 10 కోట్ల రూపాయల షేర్ క్యాపిటల్ తో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఉండనున్నారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీలు, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, రోప్ వే, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు ఉన్నాయి. ఇవన్నీ అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక పాత్ర పోషించేవే. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ సరికొత్త విధానం కీలక పాత్ర పోషించనుంది.రాజధాని అమరావతి రైతుల్లో కొందరు ప్రభుత్వ భూసమీకరణకు అంగీకరించడం లేదు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇవ్వబోమని వారు స్పష్టం చేస్తున్నారు. తమకు ఈ భూములే జీవోనాపాధి అని ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెబుతున్నారు. అంతేకాదు తాజాగా రాజధాని అమరావతిలో పర్యటించిన వరల్డ్ బ్యాంకు అధికారులకు రైతులు సీఆర్డీఏ అధికారులపై ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన పసుపులేటి జమలయ్య, కలపా శరత్ కుమార్ లు మందడంలోని తన భూములను బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాము పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు ఫిర్యాదు చేశారు. దీంతో అమరావతి రాజధాని రైతులకు సంబంధించిన ఫిర్యాదును పరిశీలించిన వరల్డ్ బ్యాంకు బృందంలోని సభ్యులు రైతులు ఇవ్వనని చెబుతున్న భూముల వివరాలను పరిశీలించాని సీఆర్డీఏ అధికారులను కోరారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలని కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులు కోరారు. దీంతో రెవెన్యూతో పాటు సీఆర్టీఏ అధికారులు నేడు భూముల ఇవ్వని రైతుల వివరాలతో పాటు సమగ్ర సర్వేను అమరావతి ప్రాంతంలో చేపట్టనున్నారు. గతంలో రాజధాని భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు కేటాయించలేదని, తమ భూమని ప్రభుత్వం తీసుకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారంటున్నారు. రాజధాని పరిసర ప్రాంతంలో రెవెన్యూ, సీఆర్డీఏ అధికారులు సర్వే చేపట్టనుండటంతో పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఫిర్యాదు చేసిన రైతులకు చెందిన భూములు కావని సీఆర్డీఏ అధికారులు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులకు తెలిపారు. అయితే సమాచార హక్కు చట్టం నుంచి సేకరించిన సమాచారాన్ని రైతులు ఇవ్వడంతో ప్రపంచ బ్యాంకు కూడా సర్వే చేయాలని పురమాయించింది. సర్వే తర్వాత ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఈ భూముల విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం ప్రభుత్వానికి సహకరిస్తూ అందరూ భూములు ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే కొందరు మాత్రం ససేమిరా అంటుండటంతో అధికారులకు తలనొప్పిగా మారింది.

డిజిటల్ బుక్ రివర్స్....

అనంతపురం, అక్టోబరు 9, ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి వేధింపులు తప్పడం లేదు. గతంలో తమిళనాడులో ఈ తరహా సంస్కృతి ఉండేది. కానీ ఇప్పుడు అది ఏపీకి పాకింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టిడిపికి వేధింపులు తప్పలేదు. ఇప్పుడు టిడిపి కూటమే అధికారంలో ఉండడంతో వైసీపీకి తప్పడం లేదు. ఈ తరుణంలో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు ప్రతిపక్ష పార్టీలు చేయని ప్రయత్నం అంటూ లేదు. గతంలో లోకేష్ తన పార్టీ కార్యకర్తల కోసం రెడ్ బుక్ రాశారు. ఇప్పుడు అదే అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రావడంతో డిజిటల్ బుక్ అంటూ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. కానీ ఈ డిజిటల్ బుక్ వికటిస్తోంది. అదే డిజిటల్ బుక్ లో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ మంత్రి విడదల రజిని తనను మోసం చేశారంటూ ఒక వ్యక్తి డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. తాజాగా అనంతపురం జిల్లాలో మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై ఇదే తరహా ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇది వికటిస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆందోళనతో ఉంది.రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ పాదయాత్ర చేశారు. ఈ నేపథ్యంలో అప్పట్లో ఎదురైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా తాను రెడ్బుక్ రాస్తున్నానని.. టిడిపి శ్రేణులను ఇబ్బంది పెట్టే నేతలు, అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ ప్రకారమే నేతల అరెస్టు జరుగుతోందని.. వారు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్న టాక్ వినిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపేందుకు డిజిటల్ బుక్ ఆవిష్కరించారు. క్యాడర్ కోరుకున్నట్టు తగ్గట్టు డిజిటల్ బుక్ ను గ్రాండ్ గా ఓపెన్ చేశారు. అయితే అందులో ఏం ఫిర్యాదులు వస్తున్నాయో తెలియదు కానీ.. సొంత పార్టీ శ్రేణులు మాత్రం ఫిర్యాదులు చేస్తుండడం ఆందోళనకు దారితీస్తోంది.మొన్నటికి మొన్న మాజీ మంత్రి రజినిపై సొంత పార్టీ శ్రేణులే ఫిర్యాదు చేశారు. తాజాగా మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పే స్వామి పై సొంత పార్టీ వారి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తానంటూ తల నుంచి 25 లక్షల రూపాయలు తీసుకున్నారని కౌన్సిలర్ ప్రియాంక, ఆమె తండ్రి విక్రం ఆరోపణలు చేస్తూ డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం తన దగ్గర రూ.75000 తీసుకున్నారంటూ మరో వ్యక్తి ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. అయితే ఇలా డిజిటల్ బుక్ రివర్స్ అవుతుండడంతో తలలు పట్టుకుంటుంది వైసీపీ నాయకత్వం. కేవలం 12 రోజుల్లో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలపై ఫిర్యాదు రావడంతో వైసీపీ హైకమాండ్ తలలు పట్టుకుంటోంది. ఇప్పుడేం చెయ్యాలంటూ తర్జనభర్జన పడుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.డిజిటల్ బుక్ వల్ల నియోజకవర్గంలో తమకు ఇబ్బందులు మొదలవుతున్నాయని, కేడర్ తమ వైపు చూడడం లేదని చర్చించుకుంటున్నారు కొందరు నేతలు.

ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

తిరుపతి, అక్టోబరు 9, తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పూర్తయిన ఈ పనులు కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానున్నాయి. కొత్తగా నిర్మిస్తున్న దక్షిణం వైపు స్టేషన్ భవనం ఆధునిక సౌకర్యాలతో యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. విమానాశ్రయ తరహాలో నిర్మించిన కాన్‌కోర్స్ పాత, కొత్త భవనాలను కలుపుతూ ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. తిరుమల వచ్చే భక్తులకు అనుకూలంగా ఉంటుంది.తిరుమల శ్రీవారి భక్తులకు, తిరుపతివాసులకు రైల్వేశాఖ తీపికబురు చెప్పింది. తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చివరి దశకు చేరుకున్నాయి. దాదాపు 95 శాతం పనులు పూర్తయ్యాయి.. కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రానుంది. త్వరలోనే దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం నగరవాసులకు, యాత్రికులకు అందుబాటులోకి రానుంది. దక్షిణం వైపు నిర్మిస్తున్న కొత్త స్టేషన్ భవనం జీ+ అంతస్తులతో ఉంటుంది. 200 కార్లు, 500 ద్విచక్రవాహనాల పార్కింగ్ కోసం 9261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో భూగర్భ పార్కింగ్ (బేస్మెంట్) సౌకర్యం కల్పిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, మహిళలకు ప్రత్యేక వెయిటింగ్ ఏరియా, ఫుడ్ కోర్ట్, మరుగుదొడ్లు, క్లాక్ రూమ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో రన్నింగ్ రూమ్, టీటీఈల విశ్రాంతి గదులతో పాటు పలు స్టాళ్లు అందుబాటులోకి వస్తాయి.ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూడా జీ+ అంతస్తులతో నిర్మిస్తున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లో రైళ్ల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, వెయిటింగ్ లాంజ్ ఉంటాయి. మొదటి అంతస్తులో కామన్ వెయిటింగ్ హాల్, షాపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. మూడో అంతస్తులో పలు కార్యాలయాలు ఉంటాయి. మొత్తం స్టేషన్ లో 23 లిఫ్టులు, 23 ఎస్కలేటర్లు అందుబాటులో ఉంటాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికంగా మారి యాత్రికులకు మరింత సౌకర్యవంతంగా మారుతుంది.రైల్వేస్టేషన్‌లో కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్ ప్రయాణికులను ఆకట్టుకుంటోంది. ఇది విమానాశ్రయ తరహాలో దక్షిణం, ఉత్తరం వైపు భవనాలను కలుపుతుంది. పాత భవనాలను కొత్తగా నిర్మించిన కాన్‌కోర్స్‌తో అనుసంధానించడం వల్ల స్టేషన్ మొత్తం ఒకేలా కనిపిస్తుంది. ఈ కాన్‌కోర్స్‌లో కింద ఆరు ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. పైనుంచి ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలకు చేరుకోవడానికి ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెట్లు ఏర్పాటు చేశారు. వృద్ధులు, పిల్లలు, ఎక్కువ లగేజీ ఉన్నవారు కూడా ఇబ్బంది పడకుండా ప్లాట్‌ఫాంలకు చేరుకోవచ్చు. రైలు వచ్చే వరకు ప్రయాణికులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పించారు. ఇక్కడ విశ్రాంతి తీసుకోవడానికి సీట్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. ఈ కొత్త ఏర్పాటుతో రైల్వేస్టేషన్‌లో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది

రెడైన్ కు అంతా సిద్ధం

విశాఖపట్టణం, అక్టోబరు 9, సాగర తీర నగరం విశాఖలో ఇదివరకే ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయబోతుంది. రూ.16 వేల కోట్లతో సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో అనుమతి తీసుకుంది. తాజాగా విశాఖపట్నం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక ఐటీ సంస్థ రాబోతోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏఐ పవర్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపింది. దాని ద్వారా ఏఐ టెక్నాలజీతో విశాఖలో వేలాది కొత్త ఉద్యోగాలు రానున్నాయి.1,000 మెగావాట్ల డేటా సెంటర్ కోసం రైడెన్ సంస్థ రూ.87,250 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. వచ్చే రెండున్నరేళ్లలో మొదటి దశ యూనిట్‌ను పూర్తి చేయాలని సంస్థ తమ ప్రతిపాదనల్ని ఏపీ ప్రభుత్వానికి పంపింది. గూగుల్ సంస్థ కూడా విశాఖపట్నంలో రూ.52 వేల కోట్లతో ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సిఫీ సంస్థ డేటా సెంటర్ కాంప్లెక్స్‌కు నిర్ణయం తీసుకుంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ సైతం విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడంతో ప్రభుత్వం ఆ సంస్థతో చర్చలు జరుపుతోంది. అందుకు సంబంధించి స్థలం, అనుమతలపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ సంస్థ విశాఖపట్నం జిల్లాలో 3 చోట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలని భావిస్తోంది. ఇందుకోసం తర్లువాడలో 200 ఎకరాలు, రాంబిల్లి అచ్యుతాపురం క్లస్టర్‌లో 160 ఎకరాలు, అడవివరంలో 120 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరింది. అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించి, రెండున్నరేళ్లలో మొదటి దశ పనులు పూర్తిచేయనుంది. రైడెన్ సంస్థ ప్రస్తావించింది. 2026 మార్చి నాటికి నిర్మాణాలు ప్రారంభించి, 2028 జులై నాటికి పనులు పూర్తిచేసి కార్యకలాపాలు ప్రారంభించాలని ప్రతిపాదనలు పంపింది. రైడెన్ సంస్థ ఏర్పాటు చేయనున్న 3 డేటా సెంటర్లకు దాదాపు 2,100 మెగావాట్ల విద్యుత్ అవసరం. విద్యుత్ సంస్థల నుండి తీసుకోవాలని సంస్థ భావిస్తోంది. తర్లువాడలో 929 మెగావాట్ల విద్యుత్, రాంబిల్లి డేటా సెంటర్‌కు 697 మెగావాట్ల విద్యుత్, అడవివరంలో 465 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని సంస్థ వెల్లడించింది.అమెరికాకు చెందిన గూగుల్ ఎల్ఎల్‌సీకి అనుబంధ సంస్థగా రైడెన్ ఏపీఏసీ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్ కంపెనీ ఉంది. ఇది సింగపూర్‌కు చెందిన కంపెనీ. రైడెన్ సంస్థ నాస్‌డాక్ స్టాక్ మార్కెట్‌లో పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల జాబితాలో ఉన్నామని ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.ఈ కంపెనీ రైడెన్ ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో మెజారిటీ వాటాదారు. రైడెన్ ఏపీఏసీ విశాఖలో ఏఐ డేటా సెంటర్ కోసం నిధులు ఇవ్వనుంది.

హడావుడి, అలజడి సృష్టించడానికే జగన్ కుట్రలు

జగన్ విశాఖ పర్యటన పూర్తిగా స్వార్థ రాజకీయం కోసమే: చీఫ్ విప్ జీవీ

వైసీపీ విమర్శలపై చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధ్వజంవిశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఒకేఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి అక్కడికి పర్యటనను ప్లాన్ చేశారని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని ఆయన విమర్శించారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైకాపా విమర్శలు, రాద్ధాంతంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా కూడా తెలియక అబద్ధప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరింత సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. పీపీపీ విధానంలో ఏర్పాటు కానున్న కళాశాలల్లో సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదన్నారు. అయినప్పటికీ జగన్ రెడ్డి ఈ నిజాలు తెలిసీ కావాలనే వైద్య కళాశాలలపై అబద్ధప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా విశాఖకు తేవలేదని గుర్తుచేసిన ఆయన, అధికారం

ఆ ఇద్దరితో పోరాడితే అగార్కర్‌కు ఓటమి తప్పదు: ఇంగ్లీష్ దిగ్గజం స్ట్రాంగ్ వార్నింగ్!

ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తు గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆస్ట్రేలియాపై మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్‌ను భారత్ కు కొత్త వన్డే కెప్టెన్ గా ప్రకటించిన అనంతరం ఈ చర్చ తెరపైకి వచ్చింది. ఈ సిరీస్ అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఈ సిరీస్‌కు కేవలం బ్యాటర్లుగా మాత్రమే జట్టులోకి తీసుకున్నారు. అయితే వారి పాత్రపై ఉన్న అనిశ్చితి ఈ చర్చకు దారితీసింది. 2027 వన్డే ప్రపంచ కప్‌ను జట్టు ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడంతో ఆస్ట్రేలియా పర్యటన ఈ ఇద్దరు అంతర్జాతీయ కెరీర్లో చివరి ఘట్టం కావచ్చనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఈ వివాదంపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వైఖరిని ఓ ఇంగ్లీష్ దిగ్గజం తీవ్రంగా విమర్శించారు.ఓ ఆటగాడు ఫిట్‌గా, అందుబాటులో ఉన్నట్లయితే జాతీయ జట్టులో స్థానం నిలబెట్టుకోవడానికి తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పష్టం చేశారు. అయితే ఇంగ్లాండ్ మాజీ పేసర్ స్టీవ్ హార్మిసన్ అజిత్ అగార్కర్ వైఖరి.. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ వంటి దిగ్గజాల విషయంలో తప్పనిసరి పోరపాటు అని భావిస్తున్నారు. స్టీవ్ హార్మిసన్ మాట్లాడుతూ.. "దురదృష్టవశాత్తూ అజిత్ అగార్కర్‌కు ఇది కష్టంగా ముగిసే అవకాశం ఉందని నేను భావిస్తున్నాను. ఈ విషయంలో గెలిచేవారు మాజీ కెప్టెన్లే.. మాజీ ఆల్ రౌండర్ కాదు కాదు" అని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "అయితే, అగార్కర్ కేవలం కోహ్లీ, రోహిత్ శర్మల మధ్య అగ్నిని రాజేయడానికి ఇలా చెబుతున్నట్లయితే, అది పర్వాలేదు. మీ పత్రాలను (పాచికలు) విప్పి, ఏమి జరుగుతుందో చూడండి," అన్నారు.ఆ ఇద్దరు ఆటగాళ్లు భారత్‌కు ముఖ్యమే అయినప్పటికీ, వన్డే క్రికెట్‌లో కోహ్లీ ప్రభావం చాలా ఎక్కువ అని స్టీవ్ హార్మిసన్ వివరించారు. ఆయన మాట్లాడుతూ, "కోహ్లీకి కొంచెం ఎక్కువ బలం ఉందని నేను భావిస్తున్నాను. కోహ్లీ ఖాతాలో పరుగులు ఉన్నాయి, అతనికంటూ ఒక పేరు ఉంది. రోహిత్ శర్మకు అంతగా లేదు. రోహిత్ శర్మ కొంచెం పెద్దవాడు. అతను విరాట్ అంత ప్రభావవంతమైన వన్డే క్రికెటర్‌గా లేడు" అని అన్నారు. సెలెక్టర్లు కోహ్లీ లేకుండా జట్టును నిర్మించడానికి ప్రయత్నిస్తే, భారత్ ఆయన లేని లోటును తీవ్రంగా అనుభవిస్తుందని మాజీ ఇంగ్లీష్ ఫాస్ట్ బౌలర్ హెచ్చరించారు.ఒక విరాట్ లేకుండా ప్రపంచ కప్ కు వెళ్తే.. ఆస్ట్రేలియా లేదా ఇంగ్లాండ్‌పై 350 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తున్నప్పుడు నంబర్ నాలుగులో గేమ్ గెలిపించగలిగే 90 సగటు ఉన్న ఆటగాడు లేకపోతే జట్టు ఎక్కడ ఉంటుందో చూడాలని అన్నారు. అజిత్ అగార్కర్ పోరాటం కావాలని కోరుకుంటే.. అతనికి అది లభిస్తుంది కానీ అతను గెలవలేడన్నారు. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో కోహ్లీ జట్టులో లేకపోతే, జట్టు ఓడిపోవడం ప్రారంభిస్తే, భారత జట్టు ఆయనను చాలా మిస్ అవుతుందని ఆయన సరదాగా అన్నారు.

సెహ్వాగ్ సతీమణితో బీసీసీఐ అధ్యక్షుడి వివాహేతర సంబంధం?

టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ వైవాహిక జీవితంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నయా ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ నిప్పులు పోసినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. సెహ్వాగ్ సతీమణి ఆర్తి అహ్లావత్‌తో మిథున్ మన్హాస్ సహజీవనం చేస్తున్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఎన్నికవ్వకముందే ఈ ఇద్దరి మధ్య ఎఫైర్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు చనువుగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఈ ప్రచారానికి బలం చేకూరుస్తున్నాయి.ఢిల్లీకి చెందిన మిథున్ మన్హాస్ ఇటీవలే బీసీసీఐ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మాజీ ప్రెసిడెంట్ రోజర్ బిన్ని పదవికాలం ముగియడంతో మిథున్ మన్హాస్‌ను కొత్త అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుభవం మిథున్ మన్హాస్‌కు లేకపోయినా.. ఢిల్లీ తరఫున సుదీర్ఘ కాలం రంజీ క్రికెట్ ఆడాడు. ఆ జట్టుకు సారథ్యం కూడా వహించాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కు మిథున్ మన్హాస్ మంచి స్నేహితుడు. ఈ క్రమంలోనే ఆర్తి అహ్లావత్‌తో అయిన పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసినట్లు ప్రచారం జరుగుతుంది.ఈ విషయం తెలిసే సెహ్వాగ్..ఆర్తి అహ్లావత్‌ను దూరం పెట్టాడనే వాదన కూడ వినిపిస్తోంది. గతేడాది సెహ్వాగ్ తన సతీమణి ఆర్తి అహ్లావత్‌కు విడాకులు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడని వార్తలు వచ్చాయి. ఈ ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు అన్‌ఫాలో కూడా చేసుకున్నారు. అప్పటి నుంచి సెహ్వాగ్, ఆర్తి అహ్లావత్ విడి విడిగా జీవిస్తున్నారు. ప్రస్తుతం వీరి విడాకుల అంశం కోర్టు పరిధిలో ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. ఇప్పటి వరకు అయితే ఈ విడాకుల వ్యవహారంపై సెహ్వాగ్, ఆర్తి అహ్లావత్ అధికారికంగా స్పందించలేదు.సెహ్వాగ్‌కు దూరంగా ఉంటున్న ఆర్తి అహ్లావత్.. మిథున్ మన్హాస్‌తో కలిసి సహజీవనం చేస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. గతంలో ఆర్తి అహ్లావత్‌కు మిథున్ మన్హాస్ జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన పోస్ట్‌లను కూడా తాజాగా వైరల్ అయ్యాయి. సెహ్వాగ్‌కు మిథన్ మన్హాస్ మిత్ర ద్రోహం చేశాడని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఇది దినేశ్ కార్తీక్, మురళీ విజయ్ స్టోరీలానే ఉందని కామెంట్ చేస్తున్నారు.2004లో వీరేంద్ర సెహ్వాగ్, ఆర్తి అహ్లావత్ వివాహం జరగగా వీరికి ఇద్దరు కుమారులు ఆర్యవీర్, వేదాంత్ సెహ్వాగ్ ఉన్నారు. 2007లో ఆర్యవీర్ సెహ్వాగ్, 2010లో వేదాంత్ సెహ్వాగ్ పుట్టాడు. ప్రస్తుతం ఈ ఇద్దరూ ఢిల్లీ తరఫున ఏజ్ క్రికెట్ ఆడుతున్నారు. 20 ఏళ్లు సాఫీగా సాగిన వీరి సంసారంలోకి మిథన్ మన్హాస్ నిప్పులు పోసాడనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సెహ్వాగ్‌కు తెలియకుండానే ఈ ఇద్దరూ సీక్రెట్ ఎఫైర్ నడిపించారనే వాదన వినిస్తోంది.వీరి వివాహేతర సంబంధం తెలియడంతో సెహ్వాగ్.. 2023లోనే ఆర్తి అహ్లావత్‌ను దూరం పెట్టినట్లు తెలుస్తోంది.

టీమిండియా అని పిలవద్దంటూ పిల్.. చివాట్లు పెట్టిన కోర్టు!

భారత క్రికెట్ జట్టును టీమిండియా అని పిలవద్దంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి చెందిన జట్టును టీమిండియా అని పిలవడం సరికాదని, అది ఓ ప్రైవేట్ సంస్థ అంటూ రీపక్ కన్సాల్ అనే న్యాయవాది ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. అయితే ఈ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. విలువైన కోర్టు సమయాన్ని వృథా చేయడమేనని పిటిషనర్‌ను చివాట్లు పెట్టింది. చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను తిరస్కరించింది.బీసీసీఐకి చెందిన జట్టును టీమిండియా అని పిలవడం ద్వారా తప్పుడు ప్రభావం పడుతుందని పిటిషనర్ తన పిల్‌లో పేర్కొన్నాడు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసార భారతి, ఆల్ ఇండియా రేడియో వంటి వాటిల్లోనూ బీసీసీఐ టీమ్‌ను భారత జట్టుగా పిలవడం సరైంది కాదని పిటిషన్‌లో ప్రస్తావించాడు. ఇలా చేయడం వల్ల ప్రైవేట్ సంస్థకు ఆర్థికపరమైన లబ్ధి చేకూరుతోందని అందులో తెలిపారు.అయితే ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు సంబంధించిన పద్ధతి ఎలా ఉందో తెలుసా? అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ రూల్స్‌పై అవగాహన ఉందా? అని చివాట్లు పెట్టింది. ఆ కమిటీలపై కేంద్రం లేదా రాష్ట్రాల జోక్యం ఉండకూడదనేది క్రీడా అసోసియేషన్స్ పాలసీ అనేది తెలుసా? అని అడిగింది. ప్రభుత్వ అధికారులు ఎంపిక చేసిన జట్టే భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాలని అంటున్నారని, ఒలింపిక్ కమిటీ పాలసీపై అవగాహన ఉందా? గతంలో ఎప్పుడైనా క్రీడా సమాఖ్యల్లో ప్రభుత్వం కలుగజేసుకున్న సందర్భాలు ఉన్నాయా? అని ఘాటుగా ప్రశ్నించింది.

కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. విరాట్ కోహ్లీ, ధోనీకి నో ఛాన్స్!

జింబాబ్వే ఆల్‌రౌండర్ సికందర్ రాజా ఆల్‌టైమ్ అత్యుత్తమ టీ20 జట్టును ప్రకటించాడు. అంతర్జాతీయ టీ20ల్లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లతో ఈ జట్టును ఎంపిక చేశాడు. ఈ ఆల్‌టైమ్ టీ20 ఎలెవన్‌కు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను సారథిగా ఎంపిక చేశాడు. భారత్ నుంచి ముగ్గురు ఆటగాళ్లు ఈ జట్టులో చోటు దక్కించుకోగా.. సౌతాఫ్రికా నుంచి ఇద్దరూ, వెస్టిండీస్ నుంచి ముగ్గురు, ఆసీస్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌ల నుంచి ఒక్కో ఆటగాడు ఎంపికయ్యాడు.ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీలకు ఈ జట్టులో చోటు దక్కలేదు. అంతర్జాతీయ టీ20ల్లో విరాట్ కోహ్లీ 125 మ్యాచ్‌లు ఆడి 46.69 సగటుతో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌లోనూ కోహ్లీకి తిరుగులేదు. నిలకడకు మారుపేరైనా కోహ్లీ పేరు ఆల్‌టైమ్ టీ20 ఎలెవన్‌లో లేకపోవడాన్ని అతని ఫ్యాన్స్ తప్పుబడుతున్నారు.కెప్టెన్‌గా అరంగేట్ర టీ20 ప్రపంచకప్ గెలవడంతో పాటు ఫినిషర్‌గా ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన ధోనీకి కూడా ఈ జట్టులో చోటు దక్కలేదు. ఈ జట్టు ఓపెనర్లుగా క్రిస్ గేల్, రోహిత్ శర్మను ఎంపిక చేసిన సికిందర్ రాజా.. వికెట్ కీపర్‌గా నికోలస్ పూరన్‌ను ఎంచుకున్నాడు. ఏబీ డివిలియర్స్, హెన్రీచ్ క్లాసెన్, కీరన్ పొలార్డ్ ఫినిషర్లుగా ఎంచుకున్న సికిందర్ రాజా.. ఆల్‌రౌండర్‌గా జడేజాను, స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రషీద్ ఖాన్‌ను తీసుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మిచెల్ స్టార్క్, షాహిద్ అఫ్రిదిలను పేసర్లుగా ఎంచుకున్నాడు.

కోహ్లీ, రోహిత్ కొనసాగుతారు.. వారి అనుభవం మాకు కావాలి: శుభ్‌మన్ గిల్

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగుతారని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా వారి సన్నద్ధత కొనసాగుతోందని తెలిపాడు. వారి అనుభవం తమకు అవసరమని తెలిపాడు. వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తొలగించి శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే.వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. దాంతో కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ ఆడటంపై సందేహాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటిస్తారనే వాదన కూడా తెరపైకి వచ్చింది. గురువారం నుంచి వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ బుధవారం మీడియాతో మాట్లాడాడు.ఈ సందర్భంగా వన్డే సారథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మలా ప్రశాంతంగా ఉంటూ.. జట్టులో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని సృష్టిస్తానని తెలిపాడు. 'రోహిత్ శర్మ చాలా కూల్‌గా ఉంటాడు. కెప్టెన్‌గా అతను జట్టులో నెలకొల్పిన స్నేహపూర్వక వాతావరణాన్ని సారథిగా నేను కొనసాగిస్తా. చాలా మంది బయటి నుంచి చాలా రకాలుగా మాట్లాడుతుంటారు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లో కొనసాగుతున్నారు.వారిద్దరి భవితవ్యంపై కూడా ఊహాగానాలు వస్తున్నాయి. టీమిండియా కోసం ఎన్నో మ్యాచ్‌లు గెలిపించారు. వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. జట్టుకు వారి అవసరం చాలా ఉంది. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అయితే నేనెప్పుడూ వర్తమానంలో ఉండేందుకు ఇష్టపడుతా. అలాగే తంలో సాధించిన విజయాలు పట్టించుకోను. ప్రతీ మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతాం. రాబోయే కొన్ని నెలలు మాకు చాలా ముఖ్యం.'అని గిల్ చెప్పుకొచ్చాడు.వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటుంది. ఈ మ్యాచ్ గెలిచి రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. మరోవైపు రెండో టెస్ట్‌లో టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతుందని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపాడు. బుమ్రాకు రెస్ట్ ఇస్తారని ప్రచారం జరగ్గా.. ఈ వార్తలను అతను ఖండించాడు.

టీమిండియా ఆటగాళ్లకు గంభీర్ దావత్!

వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ కోసం న్యూఢిల్లీకి వచ్చిన భారత ఆటగాళ్లకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దావత్ ఇచ్చాడు. బుధవారం రాత్రి తన నివాసంలో జరిగిన ఈ డిన్నర్ కార్యక్రమానికి టీమిండియా ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్‌తో పాటు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా హాజరయ్యారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జస్‌ప్రీత్ బుమ్రాలతో పాటు ఇతర ఆటగాళ్లు టీమ్ బస్‌లో గంభీర్ నివాసానికి చేరుకున్నారు. తన ఆతిథ్యాన్ని స్వీకరించేందుకు వచ్చిన ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్‌కు గంభీర్ దంపతులు స్వయంగా వడ్డించినట్లు తెలుస్తోంది.టీమిండియా ఆటగాళ్లకు హోమ్ టౌన్ ప్లేయర్స్ ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కాదు. గతంలో మహేంద్ర సింగ్ ధోనీ కూడా రాంచీకి వచ్చిన భారత జట్టుకు తన ఫామ్ హౌస్‌లో దావత్ ఇచ్చాడు. మహమ్మద్ సిరాజ్, అంబటి రాయుడు, సిరాజ్‌లు కూడా సహచర ఆటగాళ్లకు విందు ఇచ్చారు.వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌ను గెలిచిన టీమిండియా గురువారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ఆడనుంది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. మరోవైపు కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు నిలుపుకోవాలని విండీస్ భావిస్తోంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం టీమిండియాకు కీలకం.అహ్మదాబాద్ వేదికగా ఏకపక్షంగా సాగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది. ఈ క్రమంలోనే ఢిల్లీ వేదికగా జరిగే రెండో టెస్ట్‌కు బ్యాటింగ్ పిచ్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఐదు రోజుల పాటు సాగేలా పిచ్‌ను తయారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

పిల్లలకి డయాబెటిస్ ఉందని మీరు ఎలా నిర్ధారిస్తారు?

మధుమేహం ఎక్కువగా ఉన్న దేశాల జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మీ బిడ్డకు ఈ వ్యాధి నిర్ధారణ అయినప్పుడు మరియు డయాబెటిస్ మీ కుటుంబంలో వంశపారంపర్యంగా ఉన్నప్పుడు ఇది మీకు షాక్ కు అనిపిస్తుంది. డయాబెటిస్ రెండు రకాలు. మీ శిశువు క్లోమం శిశువుకు చక్కెరను సమర్థవంతంగా ఉపయోగించుకునేంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయనప్పుడు మొదటి రకం డయాబెటిస్ కు గురి అవుతుంది. పిల్లలలో డయాబెటిస్ పిల్లలలో డయాబెటిస్ రెండవ రకం సాధారణంగా పెద్దలకు మాత్రమే పరిమితం చేయబడుతుందని భావించారు. మారుతున్న అలవాట్లు ఉన్న పిల్లలకు కూడా ఇది వస్తుంది. మీ పిల్లలకి డయాబెటిస్ ఎలా నిర్ధారణ అవుతుంది? మీ పిల్లలకి డయాబెటిస్ ఎలా నిర్ధారణ అవుతుంది? మీ పిల్లలకి ఈ క్రింది లక్షణాలు ఉన్నాయని మీరు గమనించినట్లయితే, వెంటనే వాటిని వైద్యుడి వద్దకు తీసుకెళ్లండి దాహం దాహం మీ పిల్లలకి డయాబెటిస్ ఉంటే, వారు అడపాదడపా దాహం అనుభవించవచ్చు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది మరియు శరీర కణజాలాల నుండి నీటిని గ్రహిస్తుంది. మీ పిల్లలు తీపి పానీయాల కోసం ఎక్కువగా కోరుకుంటారు. తరచుగా మూత్ర విసర్జన తరచుగా మూత్ర విసర్జన అధిక దాహం కారణంగా ఎక్కువ నీరు త్రాగటం వల్ల, మీ బిడ్డకు తరచుగా మూత్రవిసర్జన మరియు విరేచనాలు ఉంటాయి. లోపలికి వెళ్ళేది బయటకు రావాలి. మీ పిల్లవాడు అసాధారణ సంఖ్యలో బాత్రూంకు వెళ్ళకుండా విరామం తీసుకోవడం గమనించినట్లయితే ఇది అధిక చక్కెర స్థాయికి సంకేతం కావచ్చు. దాన్ని విస్మరించవద్దు. బరువు తగ్గడం బరువు తగ్గడం టైప్ 1 డయాబెటిస్‌లో, ఇన్సులిన్ ఉత్పత్తిని నిలిపివేయడం వల్ల మీ శరీరం చక్కెరను ఉపయోగించి శక్తిని పెంచుకోలేకపోతుంది మరియు అందువల్ల కండరాలు మరియు కొవ్వు తగ్గుతుంది. ఇది మీ బిడ్డకు ఆకస్మిక, వేగవంతమైన కానీ వేగంగా బరువు తగ్గడానికి కారణమవుతుంది. వారికి డయాబెటిస్ ఉందని మరో సంకేతం శక్తిని వృధా చేస్తుంది ప్రొఫెసర్ సింపుల్ ఆర్థిక భావం ద్వారా సుపాండినెలా నడిపారో తెలుసుకోండి కొత్త ఆటగాళ్లందరూ ఈ రోజే చేరండి మరియు బోనస్ పాయింట్స్ క్లెయిమ్ చేసుకోండి ఉజీఎఎశ్రీవతీ ఈ హెయిర్ ఆయిల్‌తో ఏ వయస్సులోనైనా జుట్టును పెంచుకోండి! ఊజీతితీ నాతిశ్రీ శక్తిని వృధా చేస్తుంది మీ పిల్లవాడు నిరంతరం అలసటతో లేదా అలసత్వంగా కనిపిస్తున్నాడా? అలా అయితే, వారి శరీరం రక్తంలో చక్కెరను అతని కండరాలకు ఉపయోగపడే శక్తిగా మార్చదు. వారికి డయాబెటిస్ ఉందని మరో సంకేతం మరింత ఆకలితో మరింత ఆకలితో ఇన్సులిన్ స్థాయిలు తక్కువగా ఉండటం వల్ల ఇవి ఎక్కువ శక్తిని కోల్పోతాయి. ఈ కారణంగా మీ పిల్లలు తీవ్రమైన ఆకలిని అనుభవిస్తారు, ఇది అధిక రక్తంలో చక్కెర స్థాయి యొక్క సాధారణ లక్షణాలలో ఒకటి. చక్కెరను శక్తిగా మార్చడానికి శరీరం ఇన్సులిన్ ఉత్పత్తి చేసినప్పుడు, పెద్దప్రేగులోని ఆమ్లాలు శరీరంలోని చక్కెరను కరిగించుకుంటాయి. ఇది మీ పిల్లలకి అత్యవసర పరిస్థితిని కలిగిస్తుంది.ఈ పరిస్థితి డయాబెటిస్ ఉన్న ఏ బిడ్డనైనా ప్రభావితం చేస్తుంది ఈస్ట్ సంక్రమణ ఈస్ట్ సంక్రమణ టైప్ 1 డయాబెటిస్ ఉన్న బాలికలు ఈస్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ లక్షణాలను ఉంచండి మరియు మీ పిల్లలకి డయాబెటిస్ ఉందో లేదో నిర్ధారించడానికి ప్రయత్నించండి. తల్లిదండ్రుల పిల్లల ఆరోగ్య విషయాలు కూడా సాధారణ సంకేతాలు మరియు లక్షణాలు, జాగ్రత్తగా ఉండటం వల్ల మీ పిల్లల అనారోగ్యం వల్ల కలిగే సమస్యలతో సహా సమస్యలను నివారించవచ్చు.

గుర్తుంచుకోండి, గర్భిణీ స్త్రీలు, బొప్పాయి పండ్లకు దీలైనంత దూరంగా ఉండండి!

ప్రతి స్త్రీ ప్రకృతికి బహుమతిగా ఉన్న తల్లిగా ఎంతో విలువైన క్షణం అనుభవించటం సహజం. ఈ ప్రక్రియలో, ఆ అవకాశాన్ని ఉపయోగించడం ద్వారా తల్లి అయ్యే ప్రక్రియలో స్త్రీ ఎక్కువగా బాధపడుతుంది. మానసిక మరియు శారీరక మార్పులకు గురయ్యే గర్భిణీ స్త్రీలు తమలో తాము మరొక జీవితాన్ని పెంపొందించుకోవటానికి మరియు కడుపులో బిడ్డను భూమిపైకి తీసుకురావడానికి కీలకమైన విషయం.అన్ని కష్టాలను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీ తన బిడ్డ గురించి చాలా కలలు కంటున్నది. గర్భిణీ స్త్రీలలో ఊహించని గర్భస్రావాలు ఆమె శారీరకంగా మరియు మానసికంగా మార్పులు జరుగుతాయి. ఇలాంటి గర్భస్రావం జరగడానికి చాలా కారణాలు ఉన్నాయి. కారణాలు, వెతికితే గర్భిణీ స్త్రీలలో శారీరక సమస్యలు, మహిళల్లో గర్భాశయ లోపాలు, ప్రమాదాలు, తగిన మందులు, ఒత్తిడితో కూడిన వర్కౌట్స్, అధిక శారీరక అలసట, ఆహారాలు తినే అలవాట్లు మొదలైనవి.యోగ్యత లేని ఆహారం కూడా ఊహించని గర్భస్రావాలకు కారణమవుతుంది. గర్భిణీ స్త్రీ ఆరోగ్యం కోసం శ్రద్ధ వహించడం చాలా ప్రాముఖ్యమైనది, ఆమె గర్భంలో ఉన్న పిండానికి తొమ్మిది నెలలు ఆహారం ఇవ్వడం, ఆమె పోషకాలను పోషించడం మరియు పిండాన్ని ఆరోగ్యకరమైన బిడ్డగా మార్చడం వంటి ముఖ్యమైన మరియు కష్టమైన పనిని చేస్తుంది.తల్లి అయ్యే ఈ సుదీర్ఘ ప్రక్రియలో, ఆమె తన రోజువారీ కార్యకలాపాలు అనేక అంశాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వాటిలో ముఖ్యమైనది ఆహారం. ప్రతి గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారాన్ని అనుసరించాలి. గర్భిణీ స్త్రీలు గర్భస్రావం జరిగితే ఏ ఆహారాలు మరియు పదార్థాలను నివారించాలో కూడా సమాచారం తెలిసికుని ఉండాలి.సరైన పోషకాహారం తినకుండా మరియు అధికంగా ఆహారం తీసుకోవడం కూడా మహిళల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది గర్భధారణ సమయంలో కొన్ని ప్రతికూల ఆరోగ్య సమస్యలు మరియు అడ్డంకులను సృష్టిస్తుందని కూడా అంటారు. ఇలాంటి అనేక కేసులను మేము విన్నాము. గర్భిణీ స్త్రీలు బొప్పాయి పండ్లు, గుడ్లు వంటి ఆహార పదార్థాలను తింటే ప్రమాదం అని చాలా మందికి తెలియదు మరియు ఇది గర్భస్రావంకు కారణం అవుతుంది. ఈ వ్యాసంలో మీరు ఏ ఆహారాలు గర్భస్రావం కలిగిస్తాయి అనే సమాచారాన్ని కనుగొంటారు ...సాధారణంగా, బొప్పాయి పండు ఒక పోషక ఆహారం మరియు ఇది చాలా వ్యాధులను నయం చేస్తుంది కూడా. బొప్పాయి గింజ శరీరంలో రోగనిరోధక శక్తిని పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియకు సహాయం చేయడంతో పాటు, గాయాల చికిత్సలో బొప్పాయిని కూడా ఉపయోగిస్తారు. బొప్పాయి పండ్ల రసం కాలిన గాయాలు, బొబ్బలు మరియు ఇతర గాయాలకు చికిత్స చేయడానికి ఉపయోగపడుతుంది. అంతేకాక, మధుమేహం, హృదయ సంబంధ వ్యాధులు మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి కూడా మనల్ని మనం కాపాడుకోవచ్చు.బొప్పాయిలో ఇన్ని అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంది, అయితే గర్భిణీ స్త్రీలకు మరియు గర్భం పొందాలనుకునే వారికి మంచిది కాదు. బొప్పాయి పండ్లు మరియు వండని గుడ్లు గర్భస్రావం కలిస్తాయని కూడా అంటారు. అయితే, బొప్పాయి మరియు పచ్చి గుడ్లు తీసుకోవడం వల్ల గర్భస్రావం అయ్యే అవకాశం ఉంది.ఆయుర్వేదం ప్రకారం, గుడ్లు మరియు బొప్పాయి రెండూ వేడి ఆహారాలు. బొప్పాయిలోని పాల రసంలో పాపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. బొప్పాయిలోని ఈ ఎంజైమ్ ప్రోస్టాగ్లాండిన్ మరియు ఆక్సిటోసిన్ అనే మరో రెండు ఎంజైమ్‌లపై గర్భస్రావంగా పనిచేస్తాయి. ఈ ప్రోస్టాగ్లాండిన్ మరియు ఆక్సిటోసిన్ ఎంజైములు కృత్రిమంగా ఉపయోగించే ప్రసూతి శాస్త్రానికి ఉపయోగించే మాదిరిగానే ఉంటాయి. బొప్పాయిలోని ఎంజైమ్‌కు ప్రినేటల్ శ్రమ(గర్భస్రావం) చేసే సామర్థ్యం ఉంది.అందుకే వీటిని తినడం వల్ల పుట్టబోయే బిడ్డలో అసాధారణతలు ఏర్పడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఆకుపచ్చ బొప్పాయి లేదా బొప్పాయి పండులో అనేక ఎంజైములు మరియు చీము ఉంటాయి. గర్భాశయంలోని తిమ్మిరి కారణంగా గర్భస్రావాలు జరిగే ప్రమాదం ఎక్కువ.ప్రసూతి శాస్త్రంలో బొప్పాయిలోని ప్రోస్టాగ్లాండిన్ మరియు ఆక్సిటోసిన్ ఎంజైమ్‌లు తప్పనిసరి అయినప్పటికీ, అవి ముందస్తు మహిళలకు ప్రమాదం కలిగిస్తాయి. గర్భిణీ స్త్రీలు తీసుకోగల పండ్లను సూచించేటప్పుడు వైద్యులు బొప్పాయి పండ్ల గురించి తప్పకుండా చెబుతుంటారు. బొప్పాయి గింజ మరియు పండ్లు గర్భిణీ స్త్రీలపై భిన్నమైన ప్రభావాలను చూపుతున్నందున డాక్టర్ సలహా తప్పుగా పరిగణించరాదని గమనించాలి. బొప్పాయి పండు తినవచ్చు కాని బొప్పాయి కాయి, పచ్చిబొప్పాయి కాదు.బొప్పాయిలో విటమిన్ సి కంటెంట్ విటమిన్ ఎ అధికంగా ఉంటుంది మరియు దాని తీసుకోవడం వల్ల రుతు చక్రంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. బొప్పాయి పండ్లను తీసుకోవడం వల్ల శరీరంలో ఈస్ట్రోజెన్ పరిమాణం పెరుగుతుంది మరియు తద్వారా రుతు చక్రం నియంత్రిస్తుంది. పురాతన కాలం నుండి బొప్పాయిని జనాభా నియంత్రణలో ఉపయోగించిన ఉదాహరణలు ఉన్నాయి."గర్భస్రావం" అనే పదం గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం కలిగించే పదార్థాలు అని చెప్పబడింది పూర్వ కాలంలో, బొప్పాయిని తినేవారు. ఇక్కడ బొప్పాయిని సహజ గర్భనిరోధక మరియు గర్భనిరోధక మందుగా ఉపయోగిస్తారు.బొప్పాయిలోని పాపైన్ ఎంజైమ్ ప్రొజెస్టెరాన్ ఎంజైమ్‌ను అణిచివేస్తుంది, ఫలితంగా గర్భాశయ గోడ యొక్క అసంపూర్ణ మరియు సరికాని పెరుగుదల ఏర్పడుతుంది. పిండం వాడకానికి ఈ వాతావరణం అసౌకర్యంగా ఉంటుంది. అందుకే బొప్పాయి శరీరం పిండం శ్లేష్మం మీద ప్రాణాంతక ప్రభావాన్ని చూపుతుంది.పాపైన్ ఎంజైమ్ ఉనికితో పాటు, పెద్ద మొత్తంలో మొక్కల పాలు గర్భంలో విలన్‌గా పరిగణించబడతాయి. బొప్పాయిలోని వృక్షజాలం గర్భాశయాన్ని కుదించి తద్వారా గర్భస్రావం కలిగిస్తుంది.

హెచ్చరిక! మీరు వేయించిన చేపలు మరియు వేయించిన చికెన్ తింటున్నారా? మరణం ఖచ్చితంగా..!కారణం తెలుసా..?

బంగాళాదుంపల నుండి చేపల వరకు మనకు ఉడికించడం కంటే వేయించినట్లయితే ఎక్కువ తినడానికి ఇష్టపడతాము. పెద్దలే కాదు చాలా మంది పిల్లలకు వేయించిన ఆహారాన్ని ఎక్కువగా ఇష్టపడుతారు. మనం ఎంత వద్దనుకున్నా, ఉడికించిన ఆహారాలకంటే, ఫ్రైడ్ ఫుడ్స్ ను ఎక్కువగా తింటుంటాము. చేపలు, చికెన్, బంగాళాదుంపలు వంటివి వేయించి తినడం వల్ల వివిధ ప్రమాదాలు ఎదురవుతాయి. ముఖ్యంగా ఇటువంటి ఆహారాలు వేయించడం ద్వారా వాటి స్వభావం మారుతాయి మరియు మన ఆరోగ్యాన్ని బాగా ప్రభావితం చేస్తాయి. ఈ విధంగా, దీర్ఘకాలం పాటు తినడం వల్ల మరణం మన ఏకైక బహుమతి అని ప్రస్తుత పరిశోధనలో తేలింది. ఫాస్ట్‌ఫుడ్‌లోని సగం పోషకాలు కూడా ఈ వేయించిన ఆహారాలలో లేవని చెప్పవచ్చు. రుచి కోసం తింటున్న ఇటువంటి ఆహారాలలో వివిధ ప్రమాదాలు ఉన్నాయి. డీప్ ఫ్రై చేసిన లేదా వేయించిన చికెన్ మరియు చేపలను తినడం చాలా త్వరగా మరణానికి కారణమవుతుంది. దీని పూర్తి సామర్థ్యాన్ని శాస్త్రవేత్తలు ప్రచురించారు. కొనండి, వారికి తెలియజేయండి. భోజనం..! భోజనం..! భోజనం– ఈ ఒక్క పదం కోసం చాలా మంది వస్తారు. కోపం, చేదు, ద్వేషం ఉన్నా వాటిని ఆహారంలో చూపించవద్దని వారు మీకు చెబుతారు. ఇది నిజమే అయినా. తినడం ముఖ్యం కాదు. మీరు తినే ఆహారం పోషకమైనదా? అది తెలుసుకుని తినండి. ఆహారం మరియు విషం ఆహారం మరియు విషం ప్రతి వంటకానికి ప్రత్యేకత ఉంటుంది. తినగలిగే ఆహారం స్వభావాన్ని మార్చడం వల్ల శరీర ఆరోగ్యానికి ప్రత్యక్షంగా భంగం కలుగుతుంది. తరచుగా ఆహారాన్ని వేయించినప్పుడు, దాని శారీరక స్వభావం మారవచ్చు మరియు ఒక వస్తువుగా కూడా మారుతుంది. 1 లక్షల మందిపై అధ్యయనం.! 1 లక్షల మందిపై అధ్యయనం.! ఈ ఆశ్చర్యకరమైన సమాచారం ఆహారాల అధ్యయనంలో మాత్రమే బయటకు వచ్చింది. అంటే వేయించిన చికెన్, వేయించిన చేపలు మొదలైన వాటిని 1 లక్ష మందికి పైగా సర్వే చేశారు. వీరంతా చాలా వేయించిన ఆహారాలు తింటారు. అధ్యయనం వారి రోజువారీ కార్యకలాపాలను కూడా చూసింది. ప్రభావం ..? ప్రభావం ..? వారి రోజువారీ ఆహారంలో వేయించిన చికెన్, చేపలు మొదలైనవాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే షాకింగ్ నిజం బయటకు వచ్చింది. అంటే, ఇలాంటి ఆహారాలు తినడం వల్ల చాలా అవయవాలు ప్రభావితమవుతాయి. ఇది గుండె జబ్బులు, మధుమేహం మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఏ శాతం ..? ఏ శాతం ..? సాధారణంగా మనం ఈ రకమైన ఆహారాన్ని తినడం వల్ల మరణం సంభవిస్తుందన్న విషయం బాధాకరమైనది. వేయించిన చికెన్ మరియు ఫిష్ తినేవారు త్వరగా చనిపోయే అవకాశం 13 శాతం ఎక్కువ ఉందని పరిశోధనల్లో తేలింది. పురుషులు ..? మహిళలు ..? ?10,000 వేల కోట్ల జాక్‌పాట్‌కి పేరొందిన అమెరికన్ లాటరీ ఇండియాకి వచ్చింది బరువును తగ్గించిన మార్పు! – రోజుకు 1 కిలో తగ్గించండి. మధ్య పుట్టి 5ల ఖంపైన జీతం? 1 అతీ ఏ ? 1500/నెల టర్మ్ లైఫ్ కవర్. పురుషులు ..? మహిళలు ..? నూనెలో డీప్ ఫ్రై చేసిన లేదా, వేయించిన చికెన్ మరియు చేపలు తినడం పురుషుల కంటే మహిళలకు ఎక్కువ ప్రమాదం కలిగిస్తుంది. ఈ పరిస్థితి కొనసాగితే, త్వరలో మీ జీవిత భాగస్వామికి మరణం సంభవించవచ్చు. ఎవరికి ..? ఎవరికి ..? ఈ అధ్యయనం ప్రకారం, 50 మరియు 79 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు త్వరగా మరణించే అవకాశం 8 శాతం ఉంటుంది. ఇంకా, వారు చిన్న వయస్సులోనే 13 శాతం మరణాలు చిన్న వయస్సులోనే సంభవించే అవకాశం ఉంది. మీరు తప్పించుకుంటారు మీరు తప్పించుకుంటారు ప్రస్తుత పరిశోధనల ప్రకారం, మీరు వేయించిన ఆహారాన్ని తినడం కొనసాగిస్తే చిన్న వయస్సులోనే మరణం సంభవిస్తుంది. అందువల్ల, మీరు వేయించిన చికెన్, వేయించిన చేపలు మరియు వేయించిన కూరగాయలు కూడా తినకుండా ఉంటే మీరు ఆరోగ్యంగా ఉంటారు. పరిష్కారం! పరిష్కారం! మనం తినే ఆహారం మీద ప్రతికూల ప్రభావాలు లేకపోతే సరిపోతుంది. కోలుకోవడానికి ప్రయత్నించే బదులు, వారు తమ బాధలో మునిగిపోతారు.దాంతో వారు మరింత వైఫల్యాన్ని అనుభవిస్తారు.

ఇకపై ఏ పండ్ల తొక్కలను విసిరేయకండి ...వీటిని ఇలా కూడా వాడవచ్చు!!

అనేక పోషకాలు కలిగిన పుల్లని, తియ్యని పండ్లు అరటిపండ్లు. అయితే ఒకసారి మనము ఈ పండ్లను తింటే, వాటి తొక్కను చెత్తబుట్టలో వేస్తాము. కానీ ఈ పండ్లలోని తొక్క భాగం కూడా వివిధ పోషకాలతో నిండి ఉందని, ఆ పోషకాలు చర్మం మరియు శరీర ఆరోగ్యానికి చాలా అద్భుతాలు చేస్తాయని మనం మర్చిపోతాము. వండు తొక్కలో విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిలో అందాన్ని మెరుగుపరిచే ప్రయోజనాలు మరియు ఇంట్లో వివిధ రకాలుగా ఉపయోగపడుతాయి. చర్మం శుభ్రం చేయడానికి మరియు మృదువుగా చేయడానికి, చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడానికి, చర్మపు పాచెస్‌ను తొలగించడానికి, దంతాలను తెల్లగా మార్చడానికి మరియు వివిధ చర్మ సమస్యలను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. పండ్ల తొక్కలు పండ్ల తొక్కలు సౌందర్య ఉత్పత్తులు మార్కెట్లో వారు పండ్లలోని తొక్క భాగాన్ని ఉపయోగించడం ద్వారా తమ ఉత్పత్తులను ప్రత్యేకంగా తయారు చేయడానికి ప్రయత్నిస్తారు. అరటి మరియు పుల్లని పండ్ల పై తొక్కను ఉపయోగించి తయారు చేయగల కొన్ని సాధారణ పరిష్కారాలను ఈ పోస్ట్‌లో చూద్దాం. స్క్రబ్ స్క్రబ్ పుల్లని రుచి కలిగిన పండ్ల తొక్క చర్మం భాగాన్ని సహజ స్క్రబ్ తయారీలో ఉపయోగిస్తారు. ఇవి చర్మాన్ని విశ్రాంతి తీసుకోవడానికి మరియు శుభ్రపరచడానికి సహాయపడతాయి. మీరు సాధారణంగా ఉపయోగించే సబ్బుకు ప్రత్యామ్నాయంగా, శరీరం నుండి ధూళిని తొలగించడానికి మరియు చర్మం ప్రకాశవంతమైన రూపాన్ని నిర్వహించడానికి మీరు ఈ పండు చర్మం నుండి తయారైన స్క్రబ్‌ను ఉపయోగించవచ్చు. 10–20 గ్రాముల ఎండబెట్టిన నిమ్మ మరియు నారింజ పై తొక్క తీసుకోండి. ఈ చర్మాన్ని మెత్తగా రుబ్బుకుని దానికి ఓట్స్ జోడించండి. ఈ పొడిలో కొద్దిగా పెరుగు, పాలు లేదా తేనె జోడించండి. ఈ మిశ్రమంతో చర్మంలోకి రుద్దండి. తరువాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. వెసికిల్ ట్యూమర్ వెసికిల్ ట్యూమర్ సహజమైన బ్లీచ్ క్రీమ్‌తో చర్మంపై బొబ్బలు మసకబారడానికి నిమ్మకాయ మరియు నారింజ పై తొక్కను ఉపయోగించవచ్చు. పిండిచేసిన నిమ్మ తొక్క 3 గ్రాములు తీసుకొని దానితో కొద్దిగా వోట్స్ పౌడర్ జోడించండి. కొద్దిగా పసుపు పొడి మరియు మూడు చిటికెడు ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానికి పెట్రోలియం జెల్లీని వేసి ఈ మిశ్రమాన్ని నిల్వ చేయండి. రాత్రి పడుకునే ముందు ఈ మిశ్రమాన్ని ముఖం మీద రాయండి. చర్మం పాచెస్ ఉన్న ప్రాంతాలకు మరియు చేతులు మరియు కాళ్ళపై కూడా ఇది వర్తి ంచవచ్చు. 10 నిమిషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. మొటిమలు మొటిమలు అరటి తొక్కలోని కొవ్వు ఆమ్లాలు మరియు యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మృదువుగా మరియు హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి. అరటి తొక్క చిన్న ముక్క తీసుకోండి. చర్మం లోపలి భాగానికి లేదా మొటిమలు ఉన్న ప్రాంతానికి వర్తించండి. చర్మం గోధుమ రంగులోకి వచ్చే వరకు ఇలా చేయ ండి. అరగంట నానబెట్టిన తరువాత, ముఖాన్ని గోరువెచ్చని నీటి తో శుభ్రం చేసుకోండి. దీన్ని రోజు కు రెండు, మూడు సార్లు చేయం డి. తామర లేదా సోరియాసిస్ వంటి దుర్బలత్వం ఉన్నవారు ఈ పద్ధ తిని అనుసరించవచ్చు. అందువలన ఉత్తమ పరిష్కారం పొందవచ్చు. తెల్ల దంతాలు ఆర్థిక అంశాల ద్వార ప్రొఫెసర్ సింప్లీ సింపుల్ సుపాండిని గైడ్ చేయడం చూడండి ఆవబతిణనిబ తెల్ల దంతాలు అరటి తొక్క పళ్ళు తెల్లబడటానికి చౌకైన ఇంకా ప్రభావవంతమైన పరిష్కారం. మీరు మీ దంతాల తెలుపుని కోల్పోతున్నారని మరియు దంతవైద్యుడి వద్దకు వెళ్ళలేకపోతే, అరటి తొక్క ద్వారా కోల్పోయిన తెల్లని మీరు తిరిగి పొందవచ్చు. అరటి తొక లో పొటాషియం, మెగ్నీషియం మరియు మాంగనీస్ వంటి ఖని జాలు ఉన్నాయి, ఇవి దంతాల ఎనామెల్‌ను తెల్లగా మార్చడానికి సహా యపడతాయి. 2 ని మిషాలు నిరంతరం రుద్దండి. దురద దురద అరటి తొక్క పురుగుల కాట ఒకు అద్భుతమైన ఔషధంగా చెప్పవ చ్చు. రటి చర్మం లోపలి భాగంలో రుద్దడం వల్ల పురుగు కాటు వల్ల దురద, చికాకు, వాపు తగ్గుతాయి.



కిరణ్ అబ్బవరం 'కే- ర్యాంప్'.. ఎంత వసూలు చేయాలంటే?

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు కే- ర్యాంప్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. క సినిమాతో రీసెంట్ గా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అబ్బవరం.. ఒక్కసారిగా యమా క్రేజ్ సొంతం చేసుకున్నారు. క కలిసొచ్చిందనే ఉద్దేశంతో ఆ పదం ఇప్పుడు కే- ర్యాంప్ టైటిల్ లో పెట్టినట్లు ఉన్నారు. జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ త్వరలో రిలీజ్ కానుంది. దీపావళి కానుకగా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. అందుకు తగ్గట్లే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా సినిమాను రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు సంబంధించి థియేట్రికల్ బిజినెస్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర (6 ప్రాంతాలు)- రూ.3 కోట్లు సీడెడ్ - రూ.1.25 కోట్లు నైజాం - రూ.2 కోట్లు రెస్టాఫ్ ఇండియా - రూ.45 లక్షలు మొత్తం- రూ.6.75 లక్షలు అయితే కే- ర్యాంప్ థియేట్రికల్ బిజినెస్ అలా జరగ్గా.. బాక్సాఫీస్ వద్ద హిట్ స్టేటస్ సాధించాలంటే సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.8 కోట్ల షేర్ వసూలు చేయాలట. అది చిన్న నంబర్ అనే చెప్పాలి. కిరణ్ అబ్బవరానికి ఇప్పుడు మంచి క్రేజ్ ఉంది. సినిమాకు కనుక పాజిటివ్ టాక్ వస్తే.. రూ.8 కోట్లు వసూలు చేసి క్లీన్ హిట్ గా నిలవనుంది. కాగా.. మూవీపై ఇప్పటికే ఆడియన్స్ లో సూపర్ బజ్ క్రియేట్ అయింది. అనౌన్స్మెంట్ నుంచే పాజిటివ్ హైప్ ఏర్పడింది. మేకర్స్ దాన్ని మంచిగా కాపాడుకుంటూ వస్తున్నారు. వరుస అప్డేట్స్ తో సందడి చేస్తున్నారు. క్రేజీ పోస్టర్స్ ను రిలీజ్ చేస్తున్నారు. అదిరిపోయే సాంగ్స్ ను ఒక్కొక్కటిగా తీసుకొస్తున్నారు. మ్యూజిక్ లవర్స్ ను తెగ మెప్పిస్తున్నారు. ఇప్పటికే టీజర్ తో అలరించగా.. మరికొద్ది రోజుల్లో ట్రైలర్ ను రిలీజ్ చేయనున్నారు. సినిమాపై మరింతగా బజ్ క్రియేట్ చేసేందుకు ట్రైలర్ ను కట్ చేసే పనిలో ఉన్నారు. త్వరలో ఎప్పుడు విడుదల చేయనున్నారో చెప్పనున్నారు. ఏదేమైనా మరో 10 రోజుల్లో రిలీజ్ కానున్న కే- ర్యాంప్ ఎంతటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

పెద్ది బుచ్చి బాబు.. ఏదో చేసేలా ఉన్నాడే..!

ఉప్పెన చేసిన బుచ్చి బాబు పెద్ది సినిమా కోసం చాలా పెద్ద ప్లానింగ్ తోనే వస్తున్నాడని తెలుస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పెద్ది సినిమా విషయంలో ప్రతి విషయాన్ని బుచ్చి బాబు చాలా ఫోకస్ తో చేస్తున్నాడట. ప్రస్తుతం ఢిల్లీలో ఈ సినిమా షెడ్యూల్ జరుతుంది. అక్కడ సినిమాలోని కీలక సన్నివేశాలతో పాటు హీరో, హీరోయిన్ మధ్య ఒక సాంగ్ కూడా షూట్ చేస్తారని తెలుస్తుంది. ఆల్రెడీ కథ గురించి అంతా రకరకాలుగా చెప్పుకుంటున్నారు. ఆట కూలీగా ఉన్న చరణ్.. ఆట కూలీగా ఉన్న చరణ్ అవసరమైన టైంలో ఆటగాడిగా ఎలా అదరగొడతాడు అన్నది పెద్ది కథ అని తెలుస్తుంది. ఐతే ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ తో మెగా ఫ్యాన్స్ కి సూపర్ ట్రీట్ ఇచ్చిన బుచ్చి బాబు నెక్స్ట్ మరో టీజర్ ని రెడీ చేయబోతున్నారట. బుచ్చి బాబు అయితే ఈ సినిమా విషయంలో ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదలట్లేదని టాక్. పెద్ది బుచ్చి బాబు ప్లానింగ్ చూస్తుంటే ఇదేదో భారీగానే వర్క్ అవుట్ అయ్యేలా ఉందనిపిస్తుంది. సినిమాలో ఊరు నుంచి ఢిల్లీ వచ్చే సీన్స్ కూడా ఉంటాయట. తెర వెనుక బుచ్చి బాబు సీన్ రాయడం.. దానికి కెమెరా ముందు చరణ్ యాక్టింగ్ తో అదరగొట్టడం చేస్తుంటే.. రెహమాన్ తన మ్యూజిక్ తో ఆ సీన్ ని మరో లెవెల్ కి తీసుకెళుతున్నట్టు తెలుస్తుంది. పెద్ది ఫస్ట్ షాట్ తోనే సినిమా రేంజ్ ఇది అని అంచనాలు సెట్ చేసిన బుచ్చి బాబు నెక్స్ట్ రాబోతున్న ప్రమోషనల్ కంటెంట్ తో మరింత ఎక్స్ పెక్టేషన్స్ పెంచేస్తాడని తెలుస్తుంది. ఫెయిల్యూర్ ని మర్చిపోయే రేంజ్ లో.. గేమ్ ఛేంజర్ తర్వాత చరణ్ చేస్తున్న సినిమా కాబట్టి ఆ ఫెయిల్యూర్ ని మర్చిపోయే రేంజ్ లో మరో సంచలనానికి చరణ్ సిద్ధమవుతున్నాడు. చరణ్ తో బుచ్చి బాబు చేసేది మొదటిసారే అయినా సుకుమార్ సినిమా టైంలో ఉన్న క్లోజ్ నెస్ తో పెద్ది ని పెద్ద ప్లానింగ్ తోనే తీసుకెళ్తున్నాడు బుచ్చి బాబు. సినిమాను 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు. అనుకున్న డేట్ కి తీసుకొచ్చేలానే చిత్ర యూనిట్ కష్టపడుతున్నారు. పెద్ది సినిమా తర్వాత చరణ్ మళ్లీ సుకుమార్ తోనే సినిమా చేస్తాడని తెలుస్తుంది. ఆ సినిమా కూడా మైత్రి మూవీ మేకర్స్ తోనే ఉంటుందని టాక్. పెద్ది సినిమా పూర్తయ్యే వరకు సుకుమార్ కూడా నెక్స్ట్ సినిమా కోసం టైం తీసుకుంటున్నాడని తెలుస్తుంది.

శ్రీలీల బాలీవుడ్ మూవీ.. ఇన్ని ట్విస్టులు ఏంటో..?

సౌత్ లో ఆల్రెడీ తన టాలెంట్ తో మెప్పిస్తున్న శ్రీలీల ఇక్కడ సరిపోదు అన్నట్టు బాలీవుడ్ పై కూడా తన ఫోకస్ పెట్టింది. అమ్మడు ఇప్పటికే బాలీవుడ్ లో తన మొదటి సినిమా చేస్తుంది. బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ తో జత కడుతున్న శ్రీలీల ఒక రొమాంటిక్ లవ్ స్టోరీతో వస్తుంది. అనురాగ్ బసు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చూసి ఆషికి 3 అని అనుకున్నారు. కార్తీక్ ఆర్యన్, శ్రీలీల సినిమా ఆషికి 3 అని ప్రచారం జరుగుతున్నా కూడా మేకర్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. శ్రీలీల తు మెరి జిందగి హై.. ఐతే దాదాపు ఆ సినిమాకు అదే టైటిల్ ఓకే అవుతుంది అనుకున్న టైం లో ఈ సినిమా టైటిల్ గా మరొకటి పరిగణలోకి తీసుకున్నారట. టీ సీరీస్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాకు ఫైనల్ గా తు మెరి జిందగి హై అనే టైటిల్ లాక్ చేశారట. ఐతే ఆషికి ఫ్రాంచైజీ టైటిల్ ని వాడుకోవడం వల్ల అనవసరమైన ఇష్యూస్ వస్తాయని అనురాగ్ బసు అండ్ టీం ఈ సినిమా టైటిల్ మార్చేశారట. ఆషికి 2 సినిమా మోహిత్ సూరి 2013లో తీశాడు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఐతే ఇప్పుడు ఈ సినిమాకు ఆషికి 3 అని పెడితే ఎలాగైనా ఇబ్బంది అవుతుందని భావిస్తున్నారు. అందుకే తు మెరి జిందగి హై అనే టైటిల్ ని అనుకుంటున్నారట. శ్రీలీల హిందీ తొలి సినిమా విషయంలో జరుగుతున్న ఈ హంగామా ఆమెకు ప్లస్ అవుతుందనే చెప్పొచ్చు. ఈమధ్యనే మోహిత్ సూరి డైరెక్షన్ లో వచ్చిన సైయారా సినిమా సెన్సేషనల్ హిట్ అందుకుంది. కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల జోడీ.. ఇప్పుడు ఆ సినిమాను మించి ఈ మూవీ ఫలితాన్ని అందుకోవాలని చూస్తున్నారు. కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల జోడీ అదిరిపోయిందని టాక్. బయటకు చెప్పట్లేదు కానీ శ్రీలీల ఈ సినిమా కోసం లిప్ లాక్స్ కూడా కానిచ్చేసిందని టాక్. మరి ఆషికి 3 గా ప్రచారంలో ఉన్న తు మెరి జిందగి హై సినిమా ఏమేరకు యూత్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది అన్నది చూడాలి. బాలీవుడ్ ఛాన్స్ వచ్చింది కదా అని సౌత్ సినిమాలు ముఖ్యంగా టాలీవుడ్ సినిమాలను వదలకుండా అలా తన డేట్స్ అడ్జెస్ట్ చేసుకుంటూ శ్రీలీల అక్కడ ఇక్కడ సందడి చేస్తుంది. ప్రస్తుతం తెలుగులో అమ్మడు నటించిన మాస్ జాతర సినిమా ఈ నెల చివర్లో రిలీజ్ అవుతుంది.

బ్లాక్ గౌన్‌లో శోభితా ధూళిపాల క్లాసీ చార్మ్

సినీ ఇండస్ట్రీలో ఫ్యాషన్ కి కొత్త అర్థం చెప్పే హీరోయిన్స్ లలో శోభితా ధూళిపాల పేరు తప్పనిసరిగా ఉంటుంది. ఇటీవల ఆమె షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ ఫోటోలు ఆ గ్లామర్ కు మరో అర్థం చెప్పాయి. జారా బ్రాండ్‌కి సంబంధించిన ఈ ఫోటోషూట్‌లో ఆమె లుక్ సింపుల్ అయినా స్టైలిష్‌గా ఉంది. మినిమల్ మేకప్, స్పెషల్ హీల్స్, గోల్డ్ క్లచ్‌తో ఆమె లుక్ స్టన్నింగ్ అనేలా ఉంది. శోభితా కెరీర్‌ని చూస్తే, మోడలింగ్‌తో ప్రారంభించి తర్వాత సినిమాల వైపు అడుగుపెట్టింది. 2016లో 'రామన్ రాఘవ్ 2.0'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె, ఆ తర్వాత 'గుడ్‌చారి'తో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించింది. నటనలోనూ, ఫ్యాషన్‌లోనూ తాను వేరే స్థాయిలో ఉన్నానని నిరూపించుకుంది. 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్ ద్వారా ఆమె గ్లోబల్ లెవెల్‌లో గుర్తింపు పొందింది. ఆ సిరీస్‌లో ఆమె పాత్రలో ఉన్న స్ట్రాంగ్, ఎమోషనల్ వైబ్స్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేశాయి. ఆ తర్వాత హాలీవుడ్ ప్రాజెక్ట్ 'పొన్నియిన్ సెల్వన్'లో కూడా ఆమె నటనకు మంచి ప్రశంసలు అందాయి. ఈ ప్రయాణం ఆమె వెర్సటిలిటీకి నిదర్శనం. తాజాగా ఆమె సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న "చీకట్లో" వెబ్ మూవీతో మళ్లీ తెలుగులోకి వస్తోంది. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్ గురించి ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయ్యింది. శోభితా యొక్క పాత్ర ఈసారి కూడా కొత్త షేడ్స్‌లో కనిపించనుందని టాక్. మొత్తం మీద శోభితా ధూళిపాల ప్రతి సారి తన ఫోటోషూట్స్, సినిమా ఎంపికలతో ఫ్యాన్స్‌కి కొత్త ఫీలింగ్ ఇస్తోంది. ఇక రానున్న రోజుల్లో ఆమె సినిమాలు ఎలాంటి క్రేజ్ ను అందుకుంటాయో చూడాలి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**